## అధ్యాయము 16

# తుది పలుకులు

ఒక ఉత్తరమునకు మరియు ఒక నిర్దిష్ట సిద్ధాంత (ప్రమాణ) సంగ్రహ రచనకు మధ్య గల తేడా ఏమనగా, ఉత్తరము వ్యక్తిగత విషయాల గూర్చినదై యుండగా, రెండవది ఎక్కువగా సామాన్యమైనదై యుంటుంది. క్రొత్త నిబంధనలోని కొన్ని ఉత్తరములు, ఉదా. హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక, యాకోబు వ్రాసిన పత్రిక మరియు యోహాను వ్రాసిన మొదటి పత్రిక, ఎక్కువగా సామాన్యమైనవై యున్నవి, మిగిలినవన్నీ వ్యక్తిగతమైనవై యున్నవి.

కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రిక ఒక ఉత్తరమై యున్నది. అది దానియందంతటను వ్యక్తిగతమైనదై యున్నది. పౌలు తానెరిగిన మరియు ప్రేమిస్తున్న సహోదరులకు వ్రాస్తున్నాడు. తాను కొరింథీయులతో కలిగియుండినటువంటి ఈ వ్యక్తిగత సంబంధాలు ముఖ్యంగా తన ఉత్తరములోని అభివందన పలుకుల్లో కనబడుతున్నాయి.

పౌలు ఈ ఉత్తరములోని మృదువైన వీడ్కోలులను వ్రాస్తూ, అశ్రద్ధ చేయబడిన కొన్ని విషయాలపై కూడ తన ధ్యాసను నిలిపాడు. కొన్ని అంశాలు కొన్ని వచనాల్లోనే చర్చింపబడినవి. ఇతర అంశాల గూర్చి అప్పుడప్పుడు ఒక వాక్యమైనా వ్రాయలేదు. ఈ పదహారవ అధ్యాయంలో పౌలు ప్రదర్శిస్తున్న సంక్షిప్తత (తక్కువ మాటల్లో ఎక్కువ విషయాలు చెప్పుట) అతని అడుగుజాడలను అనుసరిస్తూ అతని సంబంధాలను అన్వేశించాలని ఆశిస్తున్న తరువాతి తరములవారికి ఆశాభంగాన్ని కలుగజేస్తున్నట్టున్నది. కాని ఈ సందర్భాల్లో అపొస్తలుడు భావించిన విషయాల గూర్చి కొరింథీయులకు మూలాధారాలుండినవని మనము నిశ్చయపరులమై యుండవచ్చు. అతడు విపులంగా వివరించి చెప్పాల్సిన అవసరం లేకుండింది.

### పరిశుద్ధుల కొరకైన కానుకలు (16:1-4)

**1పరిశుద్ధుల కొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము మీరును చేయుడి. 2నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువచేయవలెను. 3నేను వచ్చినప్పుడు మీరెవరిని యోగ్యులని యెంచి పత్రికలిత్తురో, వారి చేత మీ ఉపకార ద్రవ్యమును యెరూషలేమునకు పంపుదును. 4నేను కూడ వెళ్లుట యుక్తమైన యెడల వారు నాతో కూడ వత్తురు.**

**వచనము 1.** పౌలు ఈ ఉత్తరం ముగింపునకు వచ్చినప్పుడు, అతడు **విషయమైతే** అనే సూత్రమును మరొకసారి ప్రయోగించాడు. పౌలు చేతికందిన కొరింథీ సంఘం వ్రాసిన ఉత్తరంలో, వైరాగ్య (బైరాగి) జీవిత విధానములు, వైవాహిక జీవితంలోని లైంగిక సంబంధములు, విగ్రహములు పూజింపబడిన సామాజిక కార్యక్రమములు, ఆత్మసంబంధమైన వరములను సరైన విధంగా ప్రయోగించుట, మున్నగు విషయాలకు సంబంధించిన ప్రశ్నలు ఉండియుండవచ్చు. కొరింథీ సహోదరులు మృతుల పునరుత్థానము గూర్చి ఏమైనా ప్రశ్నలు లేవదీశారో లేదో అనేది నిశ్చయంగా తెలియదు, కాని ఈ విషయాన్ని కూడ చర్చించాల్సిన అవసరతను పౌలు అర్థం చేసుకొన్నాడు.

". . . విషయమైతే" అనే పదజాలము కొరింథీయులు సాంప్రదాయికమైన ఉత్తరము ద్వారా పౌలునడిగిన ప్రశ్నలనే ఎల్లప్పుడు ప్రవేశపెట్టుచుండినట్లయితే, యూదయలోని బీదల నిమిత్తము పౌలు సేకరించుచుండిన కానుకలకు కొరింథీ సంఘం ఆపాదించిన ప్రాముఖ్యతను అది సూచిస్తున్నది. ". . . విషయమైతే" అనే పదజాలము ఒక కఠినమైన సూచనయై యుండాలని పౌలు ఉద్దేశించియుండకపోవచ్చు. చందా విషయమైన ఆదేశాలను జారీ చేస్తూ, అందునిమిత్తమైన మద్దత్తును కూడగట్టుకొంటూ, ఒక క్రొత్త అంశాన్ని మొదలుపెట్టడానికి ఈ పదజాలమును పౌలు 16:1లో పునఃరుచ్చరిస్తున్నాడు.

కొన్ని విషయాలు స్పష్టం చేసుకొనవలసి యున్నది. ఈ చందాను పోగుచేయడమెలా అని కొరింథీయులు ఆశ్చర్యపడియుండవచ్చు. వారి వంతుదైన చందాను యెరూషలేము వరకు చేర్చడమెలా? పౌలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఈ పనులు చేస్తున్నాడని అతన్ని నిందించిన విమర్శకులకు సమాధానం చెప్పడానికి ఏ హామీలు వారికి సహాయకరంగా ఉండగలవు? పౌలు కదలికల వ్యూహరచనలు కొరింథులోనైతేనేమి మరియు మరొక చోటనైతేనేమి ఏ విధంగా నిర్వహింపబడవలసి యుండినను, ఈ రోజుల్లోని పౌలు జీవితమంతా బీదల కొరకైన చందాలు పోగుచేయబడు ప్రణాళికలు రచించడంలో నిమగ్నమై యుండింది. ఈ విషయం పౌలు దృష్టికి అల్పమైనదేమీ కాదు.

**పరిశుద్ధుల కొరకైన చందా** గూర్చి పౌలు మనస్సులో మెదలుచుండిన ఆందోళన ఇటీవలి విషయం కాదు. అది అతనికి మరియు యెరూషలేము సంఘములోని కొందరు "ఆధారపడదగిన సమర్థుల" మధ్య చోటుచేసుకొనిన సమావేశం సందర్భంలోనే తలెత్తినది (గలతీ. 2:9). వారు ఆరు సంవత్సరముల క్రితం సమావేశమయ్యారు. బీదలు జ్ఞాపకం చేసుకొనబడవలెనని అతడు మరియు యెరూషలేములోని సంఘ నాయకులు సహితం ఆందోళన చెందుచుండిరి (గలతీ. 2:10). పేదరికం బారిన పడిన యూదయలోని క్రైస్తవుల అవసరాలను పౌలు తన ప్రత్యక్ష అనుభవం ద్వారా తెలుసుకొన్నాడు. ఈ సంఘం తొలి దినాల్లో, సంఘ సభ్యులలో ఏ ఒక్కరైనను ఆకలితో అలమటించకుండునట్లు వారి వనరులు ఒక్కచోట కూడబెట్టారు (అపొ. 2:45; 4:34, 35). పౌలు (దమస్కు మార్గంలో యేసును కలుసుకొనినప్పటి నుండి) యెరూషలేమునకు వెళ్లడం ఇది రెండవసారి. ఈసారి పట్టణములోని క్రైస్తవులైన యూదలకు సహాయకరంగా ఉండునట్లు, అత్యధికంగా అన్యజనులైన సహోదరులు కూడబెట్టిన డబ్బు అందజేయడానికి వెళ్లాడు (అపొ. 11:29, 30). అపొస్తలుడు తాను

చేపట్టదలచిన యెరూషలేములోని పరిశుద్ధుల పరోపకార కార్యము విషయమై ఒక ప్రణాళికను రూపొందించినప్పుడు పూర్తిగా నిజాయితీపరుడై యుండెను - ఈ ప్రణాళికను అతడు తన మూడవ మిషనరీ ప్రయాణ సమయంలో అమలుచేయడానికి మొదలుపెట్టాడు. ఇతర పత్రికలలో "దాతృత్వము" అని పేర్కొంటూ, ఇచ్చట 16:1లో మాత్రమే దీనిని "చందా" λογεία (*logeia*) అని పిలుస్తున్నాడు. ఈ పదము లౌకిక సాహిత్యంలో పవిత్ర నిధుల విషయంలో తరుచుగా వాడబడింది.[1] అపొస్తలుని పదముల ఎంపిక అతడు తన ప్రయాసమునకు ఆపాదించిన ప్రాముఖ్యతను సూచిస్తున్నది. అతడు తాను పోగుచేసిన చందాను అటుతరువాత, "పరిశుద్ధుల కొరకైన పరిచర్యలో పాలుపొందుట" అనియు (2 కొరింథీ. 8:3, 4), "ఈ కృప" అనియు (2 కొరింథీ. 8:6) సూచించాడు.

యెరూషలేము మరియు యూదయలోని బీదలైన పరిశుద్ధుల కొరకు ఇంత గణనీయమైన మొత్తం పోగుచేయడం వెనుక పౌలు మూడంతల ప్రేరణగలవాడై యుండెను. మొదటిది, నిరుపేదల యెడల ఉండిన జాలి - ముఖ్యంగా తన సొంత ప్రజల పట్ల ఉండిన ఆందోళన - అతన్ని ముందుకు నడిపింది (రోమా. 9:3 చూడుము). యూదీయ మతమునకు ముఖ్యపట్టణమై యుండిన పట్టణంలో పేదరికం తాండవమాడుచుండుటలో ఆశ్చర్యం లేదు. యెరూషలేము ఎక్కువ పరిశ్రమలుగాని లేదా సారవంతమైన భూమిగాని లేని మతసంబంధమైన కేంద్రమై యుండింది. పట్టణం యొక్క మతసంబంధమైన చరిత్రనుబట్టియే అనేక మంది యూదులు ఆ పట్టణంలో నివసించాలని వాంఛించారు. వారు కొన్ని పర్యాయాలు అక్కడికి ఆర్థిక సహాయం లేకుండానే ప్రయాణమై వెళ్లుచుండిరి గనుక బ్రతికి బయటపడటానికి స్థానిక యూదుల ఔదార్యతపై ఆధారపడుచుండిరి. రెండవదిగా, ఆత్మసంబంధమైన ఇశ్రాయేలు ఆశీర్వాదములను పంచుకొనిన అన్యజనులు విశ్వాసులైన యూదులతో తమ ఐహిక ఆశీర్వాదములను పరస్పరం పంచుకొనడం సముచితమైన సంగతని అపొస్తలుడు నమ్మాడు (రోమా. 15:27).

పౌలు యొక్క మూడవ ప్రేరణ అధిక శాతం భావించుకొనబడాల్సిందే. కాని ఇది బహుశా అతనికి మిగిలిన రెండు ప్రేరణల కంటె ఎక్కువ అత్యవసరమైనదై యుంటుంది. ప్రధానంగా యూదులతో కూడిన సంఘాలకు మరియు ప్రాథమికంగా అన్యజనులైన విశ్వాసులతో కూడినదై యుండిన సంఘముల మధ్య ఇతోధికంగా పెరిగిపోవుచుండిన తీవ్ర ఉద్రిక్తతను అతడు పసిగట్టగలిగాడు. క్రైస్తవులైన యూదులు నిర్దిష్ట జాతి/భాషకు చెందినవారి విషయంలో బలమైన వ్యతిరేకార్థక అవగాహన, బహుశా స్వదేశీయ/స్వజాతీయ గుర్తింపు గూర్చిన బలమైన అవగాహన కలిగియుండిరి. సహేతుకంగా, వారు దేవునితో కలిగియుండిన ప్రీతికరమైన అంతస్తును లేక హోదాను విడిచిపెట్టడానికి సుముఖంగా లేకుండిరి. కొందరైతే వారు యూదీయ క్రైస్తవులు మాత్రమే కాదు, గాని పరిసయ్యులకు సంబంధించిన యూదీయ క్రైస్తవులై యున్నారని తమ్ముతాము గొప్పగా పరిగణించుకొన్నారు (అపొ. 15:5). అన్యజనులైన విశ్వాసులు, క్రైస్తవులగునట్లు వారు మొదట యూదులుగా మారాలని వారు స్వాధికారాపేక్షతో పట్టుబట్టారు. తన వంతుకు, పౌలు, అన్యజనులైతేనేమి మరియు

యూదులైతేనేమి క్రీస్తు వైపు తిరిగి, విధేయతతో కూడిన జీవితములు జీవిస్తూ, దేవుని వాగ్దానములలో ఖచ్చితంగా ఒకే మూలాధారం ప్రకారం పాలుపంచుకొనవలెనని నిశ్చయమైన నిర్ణయం చేసుకొన్నాడు (రోమా. 2:9-11; 10:12). భేదాభిప్రాయాల మూలాన చీలికలు పెరిగిపోవడమంటే, చివరకు యూదుల సంఘం మరియు అన్యజనుల సంఘమని రెండు వెవ్వేరు సంఘములు ఏర్పడుటకును, ఎవరికి తోచిన త్రోవలో వారు వెళ్లడానికిని అవకాశములుండినవి. ఇట్టి ఆలోచన పౌలు మనస్సులో ఏహ్యాభావమును పుట్టించుచుండినది.

అపొస్తలుని ప్రణాళిక ఇలా వుండింది: పరిచయమున్న ప్రపంచ మందంతటను ఉన్న అన్యజనులైన విశ్వాసులు, యూదయ మరియు యెరూషలేములో నున్న దిక్కులేని క్రైస్తవులకు అవసరమైయున్న భౌతిక సహాయక కార్యములలో తోడ్పడుతారు. సంబంధిత నిధులను వారు తమ సొంత అధీనంలో ఉంచుకొంటారు. యూదులైన మరియు అన్యజనులైన విశ్వాసులు ముఖాముఖిగా కలుసుకొంటుంటారు. ఇవ్విధమైన బహుమానము యూదీయ విశ్వాసులలో కృతజ్ఞతగల వైఖరిని పురికొల్పుతుంది మరియు అన్యజనులైన విశ్వాసులను వారు యూదయలోని విశ్వాసులతో పంచుకొనిన ఒప్పుకోలుతో ఆకట్టుకొంటుంది. వారి వంతుకు అన్యజనులైన సహోదరులు ప్రదర్శించిన ఈ సౌహార్ద సంకేతం యూదులైన మరియు అన్యజనులైన క్రైస్తవుల మధ్య సన్నిహితమైన సంబంధాలను నిర్మిస్తుందని పౌలు నమ్మాడు.

ఈ మొదటి ఉత్తరములో, ఈ ప్రయత్నంలో గలతీయలోని క్రైస్తవులు సహకరించుచున్నారని పౌలు కొరింథులో ఉన్న తన స్నేహితులకు జ్ఞాపకం చేశాడు. పౌలు, బహుశా ఎఫెస్సుకు వెళ్లుచుండిన తరుణంలో, గలతీయ గుండా పయనించుచుండి నప్పుడు ఈ నిధులను పోగుచేయడం మొదలు పెట్టియుండవచ్చు (అపొ. 18:23). 2 కొరింథీ. 8వ మరియు 9వ అధ్యాయంలో, కొరింథీ సంఘం ధారాళంగా ఇచ్చుచుండ వలెనని వారిని ప్రోత్సహించుట అతడు కొనసాగించాడు. ఈ విషయంలో అపొస్తలుడు మాసిదోనియ సంఘములను మాదిరిగా తీసుకొన్నాడు (2 కొరింథీ. 8:1, 2). కొన్ని నెలల తరువాత, పౌలు శీతకాలములో కొరింథులో విశ్రమించు చుండినప్పుడు (1 కొరింథీ. 16:6; అపొ. 20:2,3 చూడుము), అతడు రోమా పత్రికను రచించాడు. ఈ పత్రికలో చందా గూర్చి మరొక పర్యాయం పేర్కొన్నాడు (రోమా. 15:26). ఈ చందా గూర్చిన సుస్పష్టమైన ప్రస్తావన అపొస్తలుల కార్యముల పుస్తకంలో ఒకే ఒక్కటి ఉన్నప్పటికిని, చందా గూర్చి పాఠకులు ఒకసారి తెలుసుకొన్నారంటే, పౌలుతో కూడ పయనించుచుండిన సహచరుల గూర్చిన అపొ. 20:4లోని జాబితా సులభంగా అర్థమవుతుంది (అపొ. 24:17).

పౌలు పోగుచేసిన చందా సమైక్యతకు ఒక సరైన సాధనమై యుండవలెనని ఉద్దేశింపబడింది. కాని పౌలు చందాతో కూడ యెరూషలేము చేరుకొన్నప్పుడు అతడు చేర్చుకొనబడుట గూర్చి లూకా ఇచ్చుచున్న వర్ణన, పౌలు పడిన ప్రయాసములు అల్పమైన కార్యముగా ఆహ్వానింపబడినట్టు సూచిస్తున్నది (అపొ. 21:17-30). అపొ. 21:20, 21లోని వివరణ ఆసక్తికరమైన సమాచారమును అందజేయుచున్నదై యున్నది:

. . . సహోదరుడా, యూదులలో విశ్వాసులైనవారు ఎన్ని వేలమంది యున్నారో చూచుచున్నావుగదా. వారందరును ధర్మశాస్త్రము నందు ఆసక్తిగలవారు. అన్యజనులలో ఉన్న యూదులు తమ పిల్లలకు సున్నతి చేయకూడదనియు, మన ఆచారముల చొప్పున నడువకూడదనియు నీవు చెప్పుటవలన వారందరు మోషేను విడిచిపెట్టవలెనని నీవు బోధించుచున్నట్టు వీరు నిన్ను గూర్చి వర్తమానము వినియున్నారు.

చందా గూర్చి లూకా వీలైనంత తక్కువగా తెలియజెప్పాలని ఆశించియుండవచ్చు ఎందుకనగా అది పౌలు నిరీక్షించిన ఐక్యతను కలుగజేయుటలో విఫలమయ్యిందనే విషయం అతడు అర్థంచేసుకొన్నాడు. యెరూషలేములోని క్రైస్తవ యూదులు సున్నతిలేని సహోదరులు వారి ఔదార్యపూర్వకమైన చందాను తీసుకొని వచ్చినప్పటికిని, వారిని తమ మందలోనికి చేర్చుకోడానికి అంతగా ఆసక్తిపరులై యుండలేదు.

**వచనము 2.** కొరింథీయులు, ఎందుకు **ప్రతి ఆదివారమున** ప్రతి వాడును **తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను**? చందా నిలువ చేయబడాల్సిన విషయలో, "ప్రతి ఆదివారమున" (వారములోని మొదటి దినమున) అనే పద్ధతిని పౌలు ఏకపక్ష నిర్ణయంగా ఏర్పాటుచేయలేదు. నాలుగు సువార్తలలోని వృత్తాంతములు సహితం, యేసు సమాధి ఖాళీగా ఉండిన సంగతి ఆదివారమున కనుగొనబడిందనే విషయాన్ని స్పష్టంగా తెలియజెప్పుతున్నాయి. తరువాతి ఆదివారమున, యేసు తన అపొస్తలులను మరొక పర్యాయం కలుసుకొన్నాడు (యోహాను 20:26). ఆది సంఘం ఆరంభమైననాటి నుండి ఆరాధన నిమిత్తం క్రైస్తవులు ఆదివారం నాడు (వారములోని మొదటి దినాన) సమావేశమగుచుండిరి (అపొ. 20:7). కొరింథులోని క్రైస్తవులు "సంఘములో" ప్రవర్తించుచుండిన తీరును గూర్చి పౌలు ప్రస్తావించినప్పుడు (1 కొరింథీ. 14:35లో వలె), అతడు నిశ్చయంగా ఆదివారం నాటి సమావేశం గూర్చి వ్రాయుచుండెను. నిస్సందేహంగా, "ప్రభువు దినము" అనే పదబంధమును యోహాను ప్రయోగించినప్పుడు, అది ఆదివారమును గూర్చిన అంశమై యుండింది (ప్రకటన 1:10). ఆదివారమునాటి సమావేశము, సమాధి ఖాళీగా ఉండినదనుటకు నిదర్శనముగా నిలిచిన సంఘము యొక్క విశ్వాసమునకు సాక్ష్యమై యుండింది.

సంఘము ప్రతి ఆదివారమున (వారములోని మొదటి దినాన) సమావేశమగుట సంఘమునకు ఒక వాడుకయై యుండినదనే విషయాన్ని పౌలు మరియు తన పాఠకులు ఎరిగియుండిరి. కొరింథీయులలో ప్రతివాడు తన చందాను వారికి అనుకూలంగా ఉన్నప్పుడు ఇంటి యొద్ద నిలువ చేయవచ్చునని అపొస్తలుడు ఆదేశములను జారీచేయుచుండినట్లయితే, ఆదివారం పొంతనలేని అంశమవుతుంది. తాను కొరింథుకు చేరుకొన్నప్పుడు డబ్బు పోగుచేయబడకూడదని పౌలు ఆశించాడు, కాబట్టి ప్రతివాడు తన వంతు చందాను సంఘము ఆరాధన నిమిత్తం సమావేశమైనప్పుడు పోగుచేయవలెననేది పౌలు జారీ చేయుచుండిన ఆదేశముల భావమని అర్థం చేసుకొనడం ఉత్తమమైన అవగాహన అవుతుంది. పౌలు

చేరుకొన్నప్పుడు, అతడు ఆ డబ్బును స్వీకరించి దానిని యెరూషలేమునకు పంపిస్తాడు.

ప్రతివాడు ఎంత మొత్తం పోగుచేయాలో పౌలు పేర్కొనలేదనే విషయం గుర్తుంచుకొనదగినదై యున్నది. ఇచ్చట గాని లేదా క్రొత్త నిబంధనలో విశ్వాసులకియ్యబడిన ఆదేశములలో మరెచ్చటగాని దశమ భాగం గూర్చి ఎట్టి పరోక్ష సూచనయైనను సూచింపబడ లేదు. చందాగా ఇవ్వదలచిన “తగిన” మొత్తమును ప్రతి క్రైస్తవుడు లేక ప్రతి క్రైస్తవ కుటుంబము వ్యక్తిగతంగా నిర్ధారించుకొనవలసి యుంటుందన్నట్టు కనబడుతున్నది. క్రైస్తవ దాతృత్వమును మొదలు పెట్టడానికి దశమ భాగమియ్యడం మంచి ఆరంభమవుతుందని ఒకరనుకొనవచ్చు కాని అదొక ఊహ మాత్రమే.

**వచనము 3.** యూదయకు తానొక్కడే వెళ్లాలనే ప్రణాళిక పౌలు రచించడంలేదని స్పష్టమవుతున్నది. ఈ చందాను యెరూషలేమునకు ఎవరు తీసుకొని వెళ్లాలని కొరింథీయులు ఏర్పరచుకొంటారో వారినే పంపడానికి అతడు సిద్ధంగా ఉండినాడు. ఈ చందా యొక్క మూలాధారమేమిటో, ఇట్టి ఔదార్యము వెనుక నున్న ప్రేరణ ఏమిటో, యెరూషలేము పట్టణ క్రైస్తవులు తెలుసుకొనునట్లు, చందాతోపాటు ఒక సవివరమైన ఉత్తరమును కూడ వ్రాసి పౌలు ఈ ప్రతినిధులతో పంపించనై యుండెను. పౌలు కొరింథు పట్టణాన్ని ఖచ్చితంగా ఎప్పుడు సందర్శిస్తాడో తెలియజెప్ప లేదు. కాని అతని కార్యక్రమ కాలపట్టిక మార్చబడుటకు అనువైనదిగా ఉండినప్పటికిని, కొరింథు నుండి నేరుగా రోమా పట్టణానికి పయనించాలనేది బహుశా అతని ప్రణాళికయై యుండవచ్చు. అది అపొస్తలుల కార్యముల పుస్తకంలో పేర్కొనబడలేదు కాని ఎఫెస్సు నుండి కొరింథునకు, ప్రణాళిక వేసుకొనబడని పయనం చేయడానికి అటుతరువాత చోటుచేసుకొన్న సంఘటనలు కారణమయ్యా యన్నట్టు అగపడుతున్నది (2 కొరింథీ. 2:1 చూడుము). అటుతరువాతి సంవత్సరం లేదా ఇంకొంచెం ఆలస్యంగా అతడు మాసిదోనియలో ఉన్నప్పుడు కొరింథీయులకు తన రెండవ పత్రిక వ్రాసినప్పుడు, అతడు వారిని సందర్శించనై యుండిన దాని దృష్ట్యా వారు చందా పోగుచేయడానికి ప్రాముఖ్యత ఇవ్వాలని వారిని విన్నవించుకొనడం మానలేదు (2 కొరింథీ. 9:3-7).

మాసిదోనియలోని సంఘాలను సందర్శించిన మీదట అతడు కొరింథునకు చేరుకొన్నప్పుడు, అక్కడ నుండి రోమా పట్టణానికి వెళ్లాలనేది పౌలు ఉద్దేశమై యుంటుంది. అలాగైతే, అతడు తన ప్రణాళికలను మార్చుకొని, బహుశా యూదుల మతమును అవలంబింపబడవలెనని ప్రోత్సహించుచుండినవారు, అతనిని చంపడానికి కుట్ర పన్ని యుండుటనుబట్టి కాబోలు, కొరింథు నుండి నేరుగా సిరియాకు పయనించాలని తీర్మానించుకొన్నాడు (అపొ. 20:3). పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికను ముగించిన తరువాత ఒకసారి కంటె ఎక్కువ పర్యాయాలు తన ప్రయాణ ప్రణాళికలను మార్చుకొన్నట్టు కనబడుతున్నది. చివరకు, పౌలు కొరింథులో శీతకాలము గడిపి చందానంతటిని పోగుచేసుకొనిన తరువాత, ఆ చందాతోపాటు, యెరూషలేమునకు మాసిదోనియ గుండా పయనించాడు. ఈ చందాను తన సొంతం కోసం వాడుకొన్నాడని ఏ ఒక్కరైనను అతనిని నిందించకుండునట్లు అతడు తనతో కూడ

ఇతరులను తీసుకొని వెళ్లడానికి పౌలు తగు జాగ్రత్త వహించాడు (అపొ. 20:3, 4).

**వచనము 4.** సందర్భాలు, సంఘటనలు ఎలా మారిపోతాయో కచ్చితంగా తెలియనందున, కొరింథీయుల చందాను యెరూషలేమునకు తీసుకొని వెళ్లుచుండినవారితో తాను కూడ పయనించుటకు పౌలు ఇష్టపడ్డాడు (16:4). పౌలు ప్రణాళికలు అసంపూర్ణమైనవై యుండినవి. చందాతోపాటు అతడు కూడా వెళ్లాలా లేక మరొక దిశగా పయనించాలా అనే విషయాన్ని దేవుడే నిర్ధారిస్తాడు (16:6) . . . **యుక్తమైన యెడల** (ἐὰν δὲ ἄξιον ᾖ, *ean de axion ē*) అనే పదజాల ప్రయోగముతో, అపొస్తలుడు బహుశా అనుకొనని సంఘటనలకు తావిచ్చుచుండవచ్చు. కాని అతని మనస్సులో వేరొక ఆలోచన ఉండియుండవచ్చు. పోగుచేయబడిన డబ్బు యొక్క మొత్తం కొంత (ఎక్కువ) మొత్తానికి చేరుకొన్నప్పుడు, అతడుండుట మంచిదని అతడు సూచించి యుండవచ్చు. లేదంటే, ఇతరులెవరైనా దానిని అపహరించవచ్చు. పోగుచేయబడిన డబ్బుతోపాటు అతడు వెళ్లడం "యుక్తమని" దాని మొత్తం నిర్ధారించనట్లయితే, ఎలా నిర్ధారించాలని అపొస్తలుడు ఆశించాడో ఊహించడం కష్టమవుతుంది. అతడుండినా లేకపోయినా, చందాతోపాటు యెరూషలేము క్రైస్తవుల యొద్దకు అన్యజనులు కూడ వెళ్లవలెనని పౌలు ఆశించాడు. ముఖాముఖీ ఎదుర్కోలులో, ఔదార్యము మరియు కృతజ్ఞతతోపాటు, అన్యజనులై యుండి క్రీస్తునంగీకరించిన వారి యెడల యూదు విశ్వాసులు తమ ఎ(బె)దిరింపును కొంచెం మెత్తనపర్చాలని పౌలు నిరీక్షించాడు.

ఒక స్నేహితుడు తన స్నేహితులతో పంచుకొనుచున్నట్టు, పౌలు తన ప్రయాణ ప్రణాళికలను తన పాఠకులకు వివరిస్తున్నాడు. యెరూషలేములోని బీదల కొరకైన చందాకు మాసిదోనియలోని అన్యజనులతో కూడిన సంఘముల నుండి ఎక్కువ మొత్తమును కలుపాలనేది ఇతర విషయాలతోపాటు, ఈసారి ప్రయాణం వెనుక ఉండిన ఉద్దేశమని భావింపబడుతున్నది. కాని అతడు తన ప్రయాణ పట్టికలో కొరింథును కూడ చేర్చాడు.

## ఒక సందర్శనార్థమైన ఒక ప్రణాళిక (16:5-9)

**[5]అయితే మాసిదోనియలో సంచారమునకు వెళ్ల నుద్దేశించుచున్నాను గనుక మాసిదోనియలో సంచారమునకు వెళ్లినప్పుడు మీ యొద్దకు వచ్చెదను. [6]అప్పుడు మీ యొద్ద కొంత కాలము ఆగవచ్చును, ఒకవేళ శీతకాలమంతయు గడుపుదును అప్పుడు నేను వెళ్లెడి స్థలమునకు మీరు నన్ను సాగనంపవచ్చును.**

**[7-8]ప్రభువు సెలవైతే మీ యొద్ద కొంత కాలముండ నిరీక్షించుచున్నాను గనుక ఇప్పుడు మార్గములో మిమ్మును చూచుటకు నాకు మనస్సులేదు. [9]కార్యానుకూలమైన మంచి సమయము నాకు ప్రాప్తించియున్నది, మరియు ఎదిరించువారు అనేకులున్నారు గనుక పెంతెకొస్తు వరకు ఎఫెసులో నిలిచియుందును.**

**వచనము 5.** వారిని సందర్శించాలని అతడాశించుచుండిన విషయాన్ని పౌలు

అంతకు ముందు, 4:19లో ప్రస్తావించాడు. ఇప్పుడు, అచ్చట ఉన్న సంఘాలను సందర్శించాలను తాత్పర్యంతో ఎఫెస్సు నుండి మాసిదోనియ గుండా ఉత్తరము మరియు పశ్చిమ దిశగా పయనించాలనే ప్రణాళిక వేసుకొన్నట్టు వివరిస్తున్నాడు. ఆ తరువాత, కొరింథును సందర్శిస్తాడు. ఉత్తరమున ఉండిన గ్రీకు ద్వీపకల్పమందంతటను విస్తరించిన మాసిదోనియ ఒక ప్రాముఖ్యమైన రోమా రాష్ట్రమై యుండింది. థెస్సలొనీకయ మరియు ఫిలిప్పీ మున్నగు ముఖ్యమైన పట్టణాలు దాని సరిహద్దు లోపల తూర్పున, గ్రీసు మరియు టర్కీ దేశములకు మధ్య ఉండిన మధ్యధరా ప్రాంతములో ఉండినవి.

పౌలు కొరింథీయులకు వ్రాయుచుండిన మొదటి పత్రికను వ్రాయడం ముగించిన మీదట సంఘటనలు విశదమగుచుండగా, అపొస్తలుడు తానదివరకనుకొన్న ప్రయాణ ప్రణాళికలను చెప్పుకో దగినంతగా మార్చుకొన్నాడు. ఒకానొక సమయంలో, మొదట కొరింథుకు పయనించి, అక్కడ నుండి మాసిదోనియు వెళ్లాలని అతడు తీర్మానించుకొని యుండెను (2 కొరింథీ. 1:15, 16). అతడు ఎఫెస్సులో ఉండినప్పుడు, కార్యాను కూలమైన మంచి సమయం దొరికియుండవచ్చు, లేదా బహుశా కొరింథు సంఘం ఎదుర్కొ నుచుండిన అంతరంగ కలహమును గూర్చిన వార్త అతనికి అందియుండవచ్చు. పరిస్థితులేమై యుండినవో స్పష్టంగా తెలియదు. కాని కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికలోని తాత్కాలిక ప్రస్తావన (2 కొరింథీ. 2:1-3) అతడు ఎఫెస్సు నుండి కొరింథును శీఘ్రముగా సందర్శించి, వెంటనే మరలా ఎఫెస్సునకు తిరిగి వచ్చాడని సూచిస్తున్నది. కొరింథు సందర్శనము అతడు అనుకొన్నట్టుగాక భిన్నమైన పరిస్థితులెదురైనట్లు అర్థమవుతున్నది (2 కొరింథీ. 2:1, 2; 12:21). అతడు నిరాశాపూరితమైన ఆహ్వానమును అందుకొన్నాడు గనుక సంఘ సంక్షేమము గూర్చి విపరీతంగా చిరచిరలాడాడు. అతడు ఎఫెస్సు పట్టణాన్ని విడిచిపెట్టి వెళ్లిపోవునట్లు బలవంతం చేయబడిన తరువాత (అపొ. 20:1), అపొస్తలడు తన మొదటి తాత్పర్యం ప్రకారమే పయనించడానికి తీర్మానించుకొని మాసిదోనియ గుండా కొరింథుకు పయనమయ్యాడు. పౌలు జీవితంలో ఇదొక కల్లోల కాలమై యుండింది. ఈ సమయంలో అతడు ఇల్లూరికునకు (రోమా. 15:19) వినోద యాత్రపై బయల్దేరియుండవచ్చు. ఇల్లూరికు, గ్రీకు ద్వీపకల్పమునకు పశ్చిమాన, ఏడ్రియాటిక్ దిక్కుగా ల్యాటిన్ భాష మాటలాడబడుచుండిన ప్రాంతమై యుండింది.

**వచనము 6.** పౌలు ప్రణాళికలు తాత్కాలికమైనవై యుండినవని అతడు ప్రయోగించిన అసమాపక క్రియా పదము τυχὸν (*tuchon*, "ఒకవేళ") సూచిస్తున్నది. ప్రభువు ఏ ద్వారము తెరిస్తే ఆ ద్వారం గుండా ప్రవేశించడానికి, పయనించడానికి అతడు సంసిద్ధుడై యుండవలసి ఉండింది. తక్షణ భవిష్యత్తు కొరకైతే, అతడు మాసిదోనియ "గుండా వెళ్లును" కాని వెళ్తూ వెళ్తూ కొరింథీయులతో కూడ కొంత కాలం, బహుశా శీతకాలము గడుపుటకు ఉండాలని అతడు ప్రణాళిక వేసుకొన్నాడు. శీతకాలపు నెలల్లో మధ్యధరా సముద్రముపై పయనించడం అసాధ్యంగా ఉండింది. నావలు చిన్నవి, వాతావరణం ఉగ్రమైనదై యుండవచ్చు. అటుతరువాతి ఒకానొక సందర్భంలో, పౌలుతో కూడ ఓడలో పయనించుచుండినవారి ఓడ బ్రద్దలైపోయింది. నావికుడు మరియు ఓడ యజమానుడు అపొస్తలుని రోమా పట్టణమునకు తీసుకొని వెళ్లుచుండిన తరుణంలో,

ఓడను సముద్రపు తీరమునకు అతి సమీపంగా నడిపించారు (అపొ. 27:9, 11). మాసిదోనియ గుండా వెళ్లిన తరువాత కొరింథు పట్టణాన్ని సందర్శింవలెనన్న పౌలు కోరిక నెరవేరినట్లు స్పష్టమవుతున్నది. అతడు గ్రీసులో, బహుశా కొరింథులో మూడు మాసములు, బహుశా శీతకాలములో ఉండినాడు (అపొ. 20:3). కొన్ని సంవత్సరములలోనే, అపొస్తలుడు ఎఫెస్సులో ఉన్నప్పుడు కొరింథీయులకు తన మొదటి పత్రికను మరియు మాసిదోనియలో ఉన్నప్పుడు కొరింథీయులకు తన రెండవ పత్రికను, కొరింథులో ఉన్నప్పుడు రోమా పత్రికను రచించాడు. మనకు తెలిసినంత వరకు, ఈ సమయంలో వెలువడినంతటి అతని సాహిత్య ఉత్పాదనము, అతని జీవితంలో మరెప్పుడైనను వెలువడలేదు.

కొరింథీయుల నుండి ఆర్థిక సహాయమును పొందకూడదని అతడు చేపట్టిన నిరసనల విషయంలో (1 కొరింథీ. 9:15-18; 2 కొరింథీ. 12:13, 14), ప్రయాణ ఖర్చులను అంగీకరించడానికి, అభ్యర్థించడానికి సహితం, చాలినంత సుముఖంగా ఉండినట్టు కనబడుతున్నది. సంఘము, **నేను వెళ్లెడి స్థలమునకు మీరు నన్ను సాగనంపవచ్చునని** అతడు సూచించాడు. కొరింథీయులు పౌలునకు వేతనమును చెల్లింపలేకపోయారు, కాని అతడు సువార్త ప్రకటింపబడని ఇతర స్థలాలకు పయనించినప్పుడు అతని అవసరములకు సరిపడు విషయాలను సమకూర్చడం ద్వారా అతనికి తోడ్పడుచుండిరి. అపొస్తలుడు, భవిష్యత్తులో రోమా పట్టణంలోను మరియు స్పెయిన్ దేశమందును సువార్త ప్రకటింపవలెనను లక్ష్యముగలవాడై యుండెను (అపొ. 19:21; రోమా. 15:24).

**వచనములు 7, 8.** మాసిదోనియ సంఘముల వలె గాక, కొరింథు సంఘం విషయంలో, పౌలు తన ప్రయాణంలో ఆతురతతో కొంత సేపు మాత్రమే అగిపోవడంతో సంతృప్తిచెందేవాడు కాదు. అతడు వారి పట్ల కలిగియుండిన తన అనురాగమును వారికి చూపించడానికి ఎవ్విధంగాను ఇష్టంలేనివాడుగా ఉండలేదు. గనుకనే కొరింథులోని కొందరు సభ్యులు అతడు వారి యొద్దకు వెంటనే రావాలని చెప్పినట్లు కనబడుతున్నది. కాని అతడు, **మార్గములో మిమ్ము్మను చూచుటకు నాకు మనస్సులేదు** అని బదులు పలికాడు. ఆతురతతో కూడిన సందర్శనము వలన విషయాలు మరి ఎక్కువ జటిలమయ్యే పరిస్థితి ఉండింది. అది జరిగినట్టుగానే, పౌలు కొరింథునకు రాకుండా యింకా ఎక్కువ కాలం ఆలస్యం చేసియుంటే యింకా ఎంతో బాగుండేది. 2 కొరింథీ. 2:1, 2లో, "దుఃఖముతో" పయనించడం గూర్చి ప్రస్తావిస్తున్నాడు. ఇది అతడు ఆ పట్టణంలో మొదటిసారి ఒకటిన్నర సంవత్సరములు చెసిన బసను వర్ణిస్తున్నట్టు కనబడటం లేదు (అపొ. 18:11). వాటి ఫలితార్థములు సందేహాత్మకమైన విలువగలవై యుండినవని తాను భావించిన, పౌలు యొక్క మిషనరీ పనుల్లో చోటుచేసుకొన్న సంఘటనలను పేర్కొనడం, లూకా బుద్ధి పూర్వకంగానే మానేసి యుండవచ్చు. పౌలు కొరింథు పట్టణమును "దుఃఖముతో" సందర్శించినట్లు అపొస్తలుల కార్యముల పుస్తక రచయిత ఎరిగియుండి నట్లయితే, ఈ విషయాన్ని బుద్ధిపూర్వకంగానే పేర్కొనకుండా ఉండవచ్చు.

పౌలు ఆలోచనల్లో కొరింథు సంఘ సంక్షేమమును మించిన విషయాలుండినవి. అతడు కొరింథీయులకు తన మొదటి పత్రికను వ్రాయుచుండినప్పుడు, ఎఫెస్సులో

పనిచేయుచుండెను. ఎఫెస్సు, దాని పరిమాణములోను మరియు వాణిజ్య వ్యవహారాల ప్రాముఖ్యతలోను కొరింథు పట్టణంతో పోల్చబడదగినదై యుండింది. పెంతెకొస్తు విందునకు ముందు ఎంత సమయం పట్టుతుందో లేక పెంతెకొస్తు వరకు ఎఫెసులో నిలిచియుండాలని ఎందుకు ఆశించాడో అతడు పేర్కొనలేదు. అపొస్తలుల కార్యముల పుస్తకంలో సమకూర్చబడిన సంబంధిత వివరాలు అనేక ఆలోచనలను సూచిస్తున్నాయి.

మొదటిది, తన విషయమైన వ్యతిరేకత అన్యజనులలోను మరియు క్రీస్తునంగీకరించని యూదులలోను పెరిగిపోతున్నట్టు పౌలు గమనించినట్టున్నాడు (2 కొరింథీ. 1:8 చూడుము). కీలకమైన సమయాల్లో, అతడు ఒక నిర్దిష్టమైన చోట చేపట్టిన పనులను వదిలిపెట్టి, సంఘమునకు సంబంధించిన పనులను తాను తర్ఫీయతు చేసిన సమర్థవంతులైన నాయలకు అప్పగించి అక్కడ నుండి వెళ్లిపోవడమే ఉత్తమమైన చర్యయై యుండింది. ఇది సరైన సమయంలో చేపట్టడం ముఖ్యమై యుండింది. ఎఫెస్సులో అతడు చేపట్టిన పని ముగింపునకు వచ్చుచుండింది, కాని అతడు అంత త్వరగా ఆ పనిని విడిచిపెట్టదలచలేదు.

రెండవది, యూదుల పెంతెకొస్తు పండుగ విందు, పస్కా తరువాతి ఏబది దినములకు చేసుకొనబడింది. అనగా, "త్వరలోనే" అని అనుకొంటే, మే నెల మధ్యలో చోటుచేసుకొంటుంది. పౌలు ఎఫెస్సు పట్టణాన్ని మే నెల మధ్యలో విడిచి వెళ్లియున్నట్లయితే, అతడు మాసిదోనియలోని సంఘాలను సందర్శించడానికి వెళ్లి, ఆ తరువాత కొరింథులో శీతకాలము గడుపడానికి అతనికి దాదాపు ఒక సంవత్సరంపాటు సమయముంటుంది. మధ్యధరా సముద్రములో సాగుచుండెడి ప్రయాణాలు అతడు మరుసటి సంవత్సరం పెంతెకొస్తునాటికి సకాలంలో యెరూషలేమునకు పయనించు విధంగా మొదలవుతాయి. పెంతెకొస్తు ఒక పెద్ద పండుగయై యుండింది. గనుక రోమా ప్రపంచంలోని యూదులందరు యెరూషలేములో సమావేశమవుతారు. అయితే, యూదులైన క్రైస్తవులకు అదొక ప్రత్యేక ఆకర్షణ లేక ప్రాముఖ్యతను కలిగియుండింది. ఎందుకనగా, అది మొట్టమొదట సువార్త ప్రకటింపబడి, ఆ మీదట సంఘం ఉద్భవించిన వార్షికోత్సవమై యుండింది (అపొ. 2:1, 41). పెంతెకొస్తు దినాన పౌలు యెరూషలేమునకు చేరుకొన్నప్పుడు, చెప్పుకోదగినంత ఎక్కువ మంది యూదులైన క్రైస్తవుల దళం సమావేశమవుతారని ఆశించబడింది (అపొ. 21:20).

**వచనము 9.** ఎఫెస్సులో సఫలీకృతంగా సాగుచుండిన పని యొక్క అత్యావశ్యకత, పౌలు ఎఫెస్సు పట్టణమును విడిచివెళ్లడానికి, కొరింథు సంఘాన్ని కొద్ది రోజులు సందర్శించడానికి సహితం, సుముఖంగా లేకుండుటకుగల మూడవ హేతువై యుండింది. "యూదులేమి గ్రీసుదేశస్థులేమి, ఆసియలో కాపురమున్న వారందరును ప్రభువు వాక్యము వినిరి" అని అపొస్తలుల కార్యముల పుస్తకంలో వ్రాయబడి యున్నది (అపొ. 19:10). "ఆసియా" అనే పేరు, రోమా రాష్ట్రము అనగా, నేటి టర్కీ దేశానికి పశ్చిమమున మధ్యస్థంగా నున్న భాగము యొక్క పేరై యుండింది. ఎఫెస్సు పట్టణంతోపాటు, సార్దీస్, పెర్గమము, మిలేతు, మరియు స్ముర్ణ, మున్నగు ముఖ్యమైన పట్టణాలు దాని సరిహద్దులోపల ఉండినవి. చెప్పుకోదగినంత సఫలీకృతముతోపాటు,

అదివరకే అక్కడ ఎదిరించువారు అనేకులుండిరి. దేమేత్రి చేత నడిపింపబడుచుండిన కంసాలులు, క్రైస్తవ్యమును వ్యతిరేకించారు (అపో. 19:24). అతడు కొరింథీయులకు ఈ పత్రిక వ్రాయుచుండిన సమయంలో అతడు ఊహించుకొనిన దాని కంటె, సంభవించుచుండిన సంఘటనలు అపొస్తలునికి ఎఫెస్సులో మరి ఎక్కువ అపాయ కరమైనవై యుండబోతున్నట్టు రుజువగుచుండింది (2 కొరింథీ. 1:9 చూడుము).

పౌలు, కొరింథులో కంటె ఎఫెస్సులో ఎక్కువ కాలం పనిచేశాడు (అపో. 18:11; 20:31 చూడుము). అట్లయినను, అపొస్తలుల కార్యముల పుస్తకం మరియు కొరింథీయులకు వ్రాయబడిన పత్రికలకు మధ్య, పాఠకులకు ఎఫెస్సు సంఘం గూర్చి దాదాపుగా తక్కువగా తెలియును. ఎఫెసీయులకు వ్రాయబడిన పత్రిక, కొరింథీయులకు వ్రాయబడిన పత్రికలకు తారతమ్యంగా, ఆ పట్టణంలోని సంఘం గూర్చి చాలా తక్కువ సమాచారాన్ని ఇచ్చుచున్నది. ఎఫెస్సులోని సంఘం గూర్చి మనకు తెలియకపోవుట, తాను రచించిన పత్రిక ఆసియా ప్రాంతమందంతటను ఉన్న సంఘాల మధ్య పంపిణీ చేసుకొనబడునట్లు పౌలు రచించాడని అనేక మంది పండితులు నమ్ముదుటకు ఒక కారణమై యున్నది. ఏదేమైనప్పటికిని, ఆదిమ, అత్యధికంగా గౌరవింపబడు చేతి రాత ప్రతులలోని ప్రారంభ వచనములలో ఏ పట్టణమైనను పేర్కొనబడలేదు.[2]

## తిమోతి మరియు అపొల్లో (16:10-12)

**[10]తిమోతి వచ్చిన యెడల అతడు మీయొద్ద నిర్భయుడై యుండునట్లు చూచుకొనుడి, నావలెనే అతడు ప్రభువు పని చేయుచున్నాడు [11]గనుక ఎవడైన అతనిని తృణీకరింపవద్దు. నా యొద్దకు వచ్చుటకు అతనిని సమాధానముతో సాగనంపుడి; అతడు సహోదరులతో కూడ వచ్చునని యెదురు చూచుచున్నాను. [12]సహోదరుడైన అపొల్లోను గూర్చిన సంగతి ఏమనగా, అతడీ సహోదరులతో కూడ మీ యొద్దకు వెళ్లవలెనని నేనతని చాల బతిమాలుకొంటిని గాని, యిప్పుడు వచ్చుటకు అతనికి ఎంతమాత్రమును మనస్సులేదు, వీలైనప్పుడతడు వచ్చును.**

**వచనము 10.** క్రైస్తవులకు మార్గనిర్దేశకమును మరియు నాయకత్వమును సమకూర్చుటలో పౌలు ఒంటరిగా లేకుండెను. పౌలు పత్రికలోని చివరి పలుకుల్లో తన జతపనివారిలో కొందరు చేసిన పని మరియు సహాయము పేర్కొనబడింది. వారి వ్యక్తిగత పేర్లను వ్రాయుచుండిన ప్రక్రియలో, కొరింథీయులు అచంచల మనస్కులునైయుండి, వారొప్పుకొనిన విశ్వాసమును బలహీనపరచు బోధలను ఎదిరించవలెనని అతడు వారిని ప్రోత్సహించాడు.

అత్యంత ఫలప్రదమైన, అత్యంత రాజభక్తిగల, మరియు పౌలుతో కూడ పయనించిన వారందరితోసహా, అత్యధికంగా నమ్మదగినవాడై యుండిన వారందరిలో తిమోతి ఒకడై యుండెను (ఫిలిప్పీ. 2:19-22 చూడుము). పౌలు తన పత్రికలలో వ్రాసిన అభివందన పలుకుల్లో ఇతరులందరి కంటె తిమోతే ఎక్కువగా పౌలుతో చేరాడు. కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రికలో ఇతని పేరు కనబడటం ఇది రెండవసారి (4:17

చూడుము). కాని అతడు పౌలు ఈ పత్రికలో వ్రాసిన అభివందన పలుకుల్లో పౌలుతో కూడ చేరలేదు. తిమోతి తన పరిచర్య పనులను పౌలుతో కూడ ఎట్టి పరిస్థితుల్లో మొదలుపెట్టాడో, అపొస్తలుల కార్యముల పుస్తకం గ్రంథస్థం చేయుచున్నది. ఇతడు గలతీయ రాష్ట్ర వాస్తవ్యుడు. బహుశా లుస్త్ర అనే పట్టణమునకు చెందినవాడై యుంటాడు (అపొ. 16:1, 2).[3] అటుతరువాతి కాలంలో, అతడు అపొస్తలునికి తరచైన రాయబారి అయ్యాడు (అపొ. 19:22 చూడుము).

పౌలు ఎఫెసులో పరిచర్య చేయుచుండిన తరుణంలో తిమోతి కలిసియుండిన సంఘటనల గూర్చిన కచ్చితమైన కాల వృత్తాంతమును పున రచించడం కష్టమే. కాని అపొ. 19:21 ప్రకారంగా "మాసిదోనియ మరియు అకయ"కు వెళ్లడం కొరింథులో ముగియవలసి యుండినట్లయితే, ఎరస్తుతో ఉండినవారిలో తిమోతి కూడ ఉండియుంటాడు. "ఎరస్తు" అనే పేరు గ్రీకులలో దాదాపుగా అరుదైన పేరైయుండింది, గనుక ఇదే పేరు కొరింథులోని ఇరువురికి ఉండియుంటుందని అనుకొనలేము. తిమోతి ఎఫెసు నుండి కొరింథునకు పయనించినప్పుడు అతనితో కూడ సహచారుడై యుండిన అదే వ్యక్తి పేరు రోమా. 16:23లో పేర్కొనబడి యుంటుంది.

తిమోతి కొరింథు పట్టణమును సందర్శించినప్పుడు భయపడిన సందర్భం గూర్చిన వివరాలను పౌలు మనకందించలేదు, కాని 1 కొరింథీ. 4:17 మనకొక ఆచూకీ నియ్యవచ్చు. తిమోతి ప్రశాంతమైన ప్రవృత్తిగలవాడై యుండెనని తరుచుగా భావింపబడింది (1 తిమోతి 4:12). గనుక అతడు కొరింథులో కల్లోలం కలిగించే విరోధులను ఎదుర్కోడానికి కష్టపడ్డాడంటే, ఇదొక కారణమై యుంటుంది. ఉన్నంతలో, నిదర్శనం నిశ్చయమైనదిగా లేదు. కొరింథులోని సంఘం అనే వివాదాస్పదమైన సమస్యలతో వేధింపబడుచుండి నందువలన, ఏదైనా మార్పును అమలుచేయడానికి అవసరమగు ప్రోత్సా హకరమైన మద్దత్తు సంఘం లోపలి నుండే లభించడం తిమోతి వంటి యౌవనునికి కష్టంగా ఉంటుంది. తన ప్రాణమునకు హాని కలుగుతుందేమోనని తిమోతి భయపడాల్సి వుంటుందని పౌలు కచ్చితంగా ఆశించలేదు. కాని తగవులను తీరుస్తూ, సంఘానికి దేవుని నుండి వచ్చిన అధికారపూర్వకమైన ఆదేశాన్నియ్యడానికి తిమోతి ఒక మధ్యవర్తియై ఉండాల్సివస్తే, సంఘం అతని పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ అతనికి మద్దత్తును అందజేయాల్సి వుంటుందని ఆశించాడు. నా **వలెనే, అతడు ప్రభువు పని చేయుచున్నాడని** పౌలు తన సహచరుని గూర్చి పల్కుతున్నాడు.

**వచనము 11.** తిమోతి కొరింథునకు చేరుకొనక మునుపే, పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక చేరుకొంటుందనియు, అది సంఘం చేత చదువబడుతుందనియు అతడు ఆశించాడనేది స్పష్టమైన భావమై యున్నది. అతడప్పటికి కొరింథు చేరుకోలేదు, కాని కొన్ని నెలల్లోగా, లేదా కొన్ని వారాల్లోగానైనా చేరుకొనవచ్చునని సంఘం ఆశించుచుండింది (4:17 చూడుము). కొరింథు సంఘానికి పౌలు వ్రాసిన మొదటి పత్రికను వారికి చేరవేసిన వార్తాహరుడు తిమోతి కాకపోవచ్చు. అతని ప్రాణానికి ముప్పు ఉన్నదనే ఎటువంటి హేతువునైనను సంఘం తిమోతికి కనుపర్చకూడదని వారిని మనవిచేస్తూ, అతని ఆదర్శ పనికి తగినట్టుగా సహోదరులందరు తిమోతితో మర్యాదపూర్వకంగాను దాక్షిణ్యసహితంగాను మెలగాలని పౌలు ఆదేశించాడు. గనుక

**ఎవడైన అతని తృణీకరింపవద్దు** (αὐτὸν ἐξουθενήσῃ, *auton exouthenēsē*) అని పౌలు వ్రాశాడు. "అతని" అనే సర్వనామము యొక్క స్థానము ఈ మాటను నొక్కివక్కాణించు చున్నది. అతనికి అప్పగింపబడిన కార్యభారము దేవుడు అభిషేకించిన ఆదర్శ ఉద్యమమై యున్నందు వలన, ఏదో కొద్ది గొప్పగా మర్యాద చేస్తే చాలన్నట్టుగాక, సంఘం ఈ యౌవన ప్రబోధకున్ని తిరస్కరిస్తూ, చులకనగా చూడకూడదనేది దీని అర్థమై యున్నది.

పౌలు పత్రికలు, ఈ పత్రిక యొక్క తక్షణ ఆందోళనల ఆస్కారమునకు వెలుపల అతని జీవితంలో ఎన్నో గొప్ప విషయాలు చోటుచేసు కొనుచుండినవని తెలియజెప్పే జ్ఞాపికలతో నిండియున్నవి. కొరింథీయులు తిమోతి మాటలను చెవినిబెట్టాలనియు, అతని పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలనియు, తిమోతి తన ప్రయాణమును పూర్తిచేయునట్లు అతని అవసరాలు తీర్చాలనియు పౌలు వారిని విన్నవించుకొన్నాడు. పౌలు పేర్కొన్న **సహోదరులు**, అతని స్నేహితుడైన తిమోతితో కూడ పయనించుచుండినవారు ఎఫెస్సులో నున్న పౌలు యొక్క సహచరులై యుండవచ్చు. "నేను మరియు నాతో కూడ నున్న సహోదరులు అతని రాక కొరకు ఎదురుచూస్తున్నామని" పౌలు మరొక మాటలో చెప్పుచుండవచ్చు. వీరిని గుర్తుపట్టడానికి చేయబడు ఏ ప్రయత్నమైనను కేవలము మానసిక దృష్టికోణమే అవుతుంది.

**వచనము 12.** పౌలు కొరింథీయులకు వ్రాయుచున్న మొదటి పత్రికలోని 4వ అధ్యాయం తరువాత, ఇంత వరకు, పత్రిక ముగింపునకు వచ్చుచున్నప్పటి వరకు, అదనపు విషయాలను విశదం చేయాలని అపొస్తలుడు ఆశించినంత వరకు, అపొల్లో గూర్చి మరి ఎక్కువగా ఏమియు తెలియజెప్పలేదు. కొరింథులో కొంత కాలం గడిపిన తరువాత, అలెక్సంద్రువాడైన యూదు క్రైస్తవుడు తన దారిన తాను వెళ్లిపోయాడు. అతడు ఎఫెస్సు పట్టణానికి తిరిగి వచ్చియుండినట్లయితే, కొరింథు సంఘానికి సంబంధించిన విషయాలను అతడు మరియు పౌలు చర్చించడానికి చక్కని అవకాశాన్ని కల్పించేదే. అది అతని కోరికయై యుండినదో లేదో కాని, కొరింథులో చోటుచేసుకొనుచుండిన కొంత వివాదం యొక్క జాడ అపొల్లోకు విరోధంగా లేవదీయబడిన గోతిలో పౌలును పడవేసిన పక్షతత్వంలో దొరికింది. ఎవ్విధమైన కలహములోనైనను నిమగ్నమై యుండుటకు అపొస్తలుడు నిరాకరించాడు. వారు సేవించుచుండిరని కొరింథీయులు తెలుసుకోవాలని అతడాశించాడు (3:5-7).

స్పష్టంగా, అపొల్లో, పౌలు చేతి క్రింద పనిచేయుచుండినవాడు కాదు. అపొల్లో కొరింథునకు వెళ్లి, సంఘంలో హాజరు కావలసిందని చెప్పడానికి పౌలు తన అపొస్తలిక అధికారమును ప్రయోగించలేదు. సంఘ పరిపాలన విషయంలో క్రైస్తవ మతాధిపతుల అధికార పద్ధతి ఏదియు లేకుండింది. అతడు (అపొల్లో) **మీ యొద్దకు వెళ్లవలెనని నేనతని చాల బతిమాలుకొంటిని** (πολλά, *polla*) అని మాత్రమే చెప్పుతున్నాడు, పౌలు. అనగా, "నేనతన్ని పదే పదే ప్రోత్సహించాను" లేక, "నేనతన్ని ఒప్పించడానికి నేను కలిగియుండిన సమ్మతింపజేయు సకల సాధనములను ఉపయోగిస్తూ అతన్ని ప్రోత్సహించాను" అని చెప్పుతున్నట్టు పౌలు భావమై యుండవచ్చు. అపొల్లో వారితో

కూడ కొరింథుకు వెళ్లవలసిందని చెప్పుతూ పౌలు ప్రయోగించిన "సహోదరులు" అనే వారిలో స్తెఫను, ఫొర్మూనాతు, మరియు అకాయికు ఉండియుండవచ్చు (16:17). వీరు కొరింథు సంఘం వ్రాసిన ఉత్తరమును పౌలునకు అందజేసి (7:1), ఆ మీదట దానికి పౌలు వ్రాసిన జవాబును మరలా కొరింథు సంఘానికి అందజేసినవారై యుందురు. కొరింథు సంఘాన్ని సంక్షోభంలో పడవేయుచుండిన వివాదములకు సాధ్యమైనంత దూరంగా ఉండాలని అపొల్లో ఆశించియుంటాడు. కారణాలేవైనా, **యిప్పుడు వచ్చుటకు అతనికి ఎంతమాత్రమును మనస్సు లేదని** పౌలంటున్నాడు. అట్లయినను, **వీలైనప్పుడతడు** [అపొల్లో] **వచ్చునని** పౌలు తన పాఠకులకు అభయమిస్తున్నాడు. ఈ పండితోత్తముడు ఎప్పటికైనా కొరింథు పట్టణానికి తిరిగి వచ్చాడో లేదో అనియు, గ్రీసు మరియు ఆసియా దేశాల్లోని సంఘాల్లో ఒకవేళ అతడు ఏదైనా పాత్ర వహించియుంటే, అదేమైయుండిందో మనకు తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉన్నది.

## బలమైన మందలింపు (16:13, 14)

**[13]మెలకువగా ఉండుడి, విశ్వాసమందు నిలుకడగా ఉండుడి, పౌరుషముగలవారై యుండుడి, బలవంతులై యుండుడి; [14]మీరు చేయు కార్యములన్నియు ప్రేమతో చేయుడి.**

నాలుగు చిన్న మందలింపుల పరంపరలతో, పౌలు తన ఆకాంక్షలను మరియు కొరింథీ సంఘం కొరకు చేయుచుండిన తన ప్రార్థనను క్రోడీకరించాడు. కొరింథీయులు తన మందలింపులను లక్ష్యపెట్టుతున్నారంటే, అది పౌలు తన పత్రికలో వ్రాసిన ఆదేశములను అనుసరించుటతో సమానమైనదవుతుంది. కాని ఒక్కొక్క మందలింపును అపొస్తలుడు సంబోధించిన సమస్యలతో ముడిపెట్టడానికి ప్రయత్నించుట ఆశించినంత సత్ఫలితాన్నివ్వదు.

**వచనము 13.** సంఘం **మెలకువగా ఉండవలెనని** (γρηγορέω, *grēgoreō*) పౌలు చెప్పుతున్నాడు. ఈ పదము కొన్ని పర్యాయములు ప్రభువు రాకడ కొరకు మెలకువగా నుండాల్సిన పరిస్థితిని సూచించడానికి వాడబడుతున్నది (మార్కు 13:35; 1 థెస్స. 5:6). కాని ఇక్కడ పౌలు మనస్సులో ప్రభువు ఆగమనము (*parousia*) లేదు. కొన్ని పర్యాయములు, "నిద్రపోకుండా పూర్తిగా మెలకువగా ఉండుట" అనేది ఈ పదము యొక్క అవగాహనయై యున్నది (కొలొస్స. 4:2). పౌలిచ్చిన ఇతర మందలింపుల దృష్ట్యా, అపొస్తలుడు బహుశా అభిప్రాయ భేదాలు, దురహంకారము, పోటీలు, శారీరక సుఖాభిలాషలు, మరియు దుష్టుని కుతంత్రముల విషయంలో క్రైస్తవులు మెలకువగాఉండాలని వారిని హెచ్చరించడానికి ఈ పదాన్ని ఈ వాక్యభాగంలో ప్రయోగించి యుండవచ్చు (2 కొరింథీ. 12:20; 1 పేతురు 5:8 చూడుము).

**విశ్వాసమందు నిలుకడగా ఉండుట** అనగా, అపొస్తలిక బోధను గట్టిగా అంటిపెట్టుకొని యుండుట అని అర్థం. దీనినే వ్యతిరేకార్థంతో చెప్పుకొన్నట్లయితే, సంఘం క్రైస్తవ సిద్ధాంతం మరియు నైతికత పట్ల కలిగియున్న అంకితముతో జోక్యం

కలుగజేసుకొనే వివేచనతో కూడిన ప్రచారమునకు దూరంగా ఉండుట అని చెప్పుకొనవచ్చు (2 థెస్స. 2:15 చూడుము). కొరింథులోని క్రైస్తవులు **పౌరుషము గలవారై యుండవలెనని** (ἀνδρίζομαι, *andrizomai*) అపొస్తలుడు వారిని విన్నవించుకొన్నాడు. ఈ పదము క్రొత్త నిబంధనలోఇచ్చట మాత్రమే వ్రాయబడి యున్నది. ఈ పదము పురుషులకు ఎలాంటి మార్పులేకుండా ఆరోపింపబడిన ఆదర్శప్రాయమైన ప్రవర్తనకు పిలుపు నిచ్చుచున్నదానిగా అర్థం చేసుకొనబడవలెను. వారు చిన్న పిల్లల మాదిరిగా ప్రతి చిన్న విషయానికి రచ్చ చేయడంగాని లేదా జగడమాడటం గాని చేయకూడదు. కాని విగ్రహారాధనలు, ఇంద్రియసుఖాసక్తులు, మరియు అన్యమతారాధికులైన వారి సమాజంలో సామాన్యమైనవై యుండిన ఇతర పాపములను వాస్తవికంగాను మరియు సాహసోపేతంగాను అంచనా వేయాలి. ఇటువంటి ప్రవర్తనలను క్రైస్తవులు నిశ్చయతతోను మరియు ఒప్పింపుతోను తృణీకరించాల్సిందే. **బలవంతులై యుండుడి** అనే మాటలు నొక్కివక్కాణిస్తూ ఇదివరకటి మందలింపులతో పర్యాప్తమవుతున్నాయి. శారీరక శోధనలను ఎదిరిస్తూ వాటికి విరోధంగా నిలువబడుతూ, అపొస్తలిక సిద్ధాంతమును గట్టిగా హత్తుకొని యుండుటకు బలము మరియు పట్టుదల ఆవశ్యకమవుతాయి. సాధ్యమైన చోటెల్లా, స్థిరత్వము మరియు బలమునకు మధ్య, మరియు మృదుత్వము మరియు సహనమునకు మధ్య క్రైస్తవ జీవితములో సున్నితమైన సమతుల్యము నిర్వహించుకొనవలసి యుంటుంది.

**వచనము 14.** యేసు ప్రదర్శించిన మాదిరిని అనుసరిస్తూ (ఉదా. మార్కు 12:29-31), క్రైస్తవులు ఏంచేసినా లేదా ఏమైయున్నా, దైవభక్తితో కూడిన జీవితమును జీవించడానికి ప్రేమను అండగా నుండు శక్తిగా ఆలింగనము చేసుకొనడంలో విఫలులు కావద్దంటూ పౌలు క్రైస్తవులకు హామీ ఇచ్చాడు. క్రైస్తవ జీవితానికి ప్రేమ పునాదియై యున్నదనే విషయాన్ని 13వ అధ్యాయంలో అపొస్తలుడు సువిదితం చేశాడు. కొరింథీ సంఘం ఎదుర్కొనుచుండిన కష్టాలు మరియు సమస్యల దృష్ట్యా, 16:13, 14లోని మందలింపులను, క్రీస్తునందలి ఎదుగుదలకు ఆవశ్యకమగు కీలకాంశములుగా పౌలు పేర్కొన్నాడు.

ఈ పలుకులతో, కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రిక దాని ఆరంభంలో ఉన్న అదే గమనికతో ముగింపవుతున్నది. తన పాఠకులు "ఏకీభావముతో మాటలాడుచు," "కక్షలు లేకుండా ఉంటూ," "యేక మనస్సుతోను ఏక తాత్పర్యంతోను సన్నద్ధులై యుండవలెనని" 1:10లో అపొస్తలుడు వారిని వేడుకొన్నాడు. మనము 1:10ని ఈ పత్రిక అంతటికి ఒక విధమైన సిద్ధాంత వ్యాసమునకు సరిపడు ప్రకటనగా తీసుకొన్నట్లయితే, 16:14 ఆ సిద్ధాంత వ్యాసమునకు మరి ఎక్కువ స్పష్టంగాను, ఒప్పింపుతోను చెప్పబడుతున్న ప్రకటనగా ప్రయోజనపడుతుంది **మీరు చేయు కార్యములన్నియు ప్రేమతో చేయుడి**. ఈ మాటలు అత్యంత ఔన్నత్యమైన మందలింపు మాటలై యున్నవి.

## స్తెఫను, ఫొర్మూనాతు, మరియు అకాయికు (16:15-18)

**[15]స్తెఫను ఇంటివారు అకయ యొక్క ప్రథమఫలమై యున్నారనియు, వారు పరిశుద్ధులకు పరిచర్య చేయుటకు తమ్మును తాము అప్పగించుకొని యున్నారనియు మీకు తెలియును. [16]కాబట్టి సహోదరులారా, అట్టివారికిని, పనిలో సహాయముచేయుచు ప్రయాసపడుచు ఉండు వారికందరికిని మీరు విధేయులై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. [17-18]స్తెఫను, ఫొర్మూనాతు, అకాయికు వచ్చినందున సంతోషించుచున్నాను. మీరు లేని కొరతను వీరు నాకు తీర్చి నా ఆత్మకును మీ ఆత్మకును సుఖము కలుగజేసిరి గనుక అట్టివారిని సన్మానించుడి.**

**వచనము 15.** ఏ సంఘ సమాజంలోనైనా, వారి మాదిరితో ఇతరులను నడిపించువారు కొందరుంటారు. పౌలు, తన స్వహస్తములతో బాప్తిస్మమిచ్చిన స్తెఫను యొక్క కుటుంబమంతటిని కొరింథీ సంఘం యెదుట ఉంచుతున్నాడు (1:16). ఈ కుటుంబ సభ్యులు **అకయ యొక్క ప్రథమఫలమై** యుండుట, వీరు కొరింథు ప్రాంతములో క్రీస్తునంగీకరించినవారిలో మొదటివారై యుండిరని సూచించుచున్నది. అకయ రోమా సామ్రాజ్యంలోని గ్రీకు ద్వీపకల్పమునకు దక్షిణ ప్రాంతంలో దాదాపు చాలా పెద్ద రాష్ట్రమై యుండింది. ఈ రాష్ట్రంలో గ్రీసునకు దక్షిణాన ఉండిన Peloponnesus అంతా మరియు కొరింథు జలసంధికి ఉత్తరాన ఉండిన ఏథెన్సు వంటి ముఖ్య నగరములన్నియు కలిసియుండినవి. ఉత్తర దిక్కున ఉండిన అకయ మరియు మాసిదోనియ, ముఖ్యంగా గ్రీసు దేశంలోని రోమా సామ్రాజ్య పరిపాలనా సంబంధమైన ప్రాంతములను కలిగియుండినవి. సరిహద్దులు మరియు వ్యవస్థీకరణము, సామ్రాట్టుపై ఆధారపడి యుండినవి. పౌలు ఈ పట్టణమును సందర్శించినప్పుడు, రోమీయుల అకయ పరిపాలనకు కొరింథు ముఖ్య పట్టణమై యుండింది. స్తెఫను మరియు అతని కుటుంబ సభ్యులు అవశ్యముగా ఆకయలోని మొట్టమొదటి క్రైస్తవులు కాదు (అపొ. 17:34 చూడుము), కాని క్రీస్తును మొదట అంగీకరించినవారిలో వారు కూడ ఉండిరి.

“ప్రథమ ఫలములు” అనే పదం, స్తెఫను మరియు అతని కుటుంబ సభ్యులు క్రీస్తునంగీకరించుట, ఇతరులు కూడ సువార్తకు విధేయులయ్యారని చెప్పుతున్నట్టు సూచిస్తున్నది. అదే విధంగా, క్రీస్తు పునరుత్థానము మున్ముందు మరి ఎక్కువ సంభవింపనై యున్నదని వాగ్దానము చేయుచున్నది (15:23). ఆసియ రాష్ట్రంలో, Aegean సముద్రానికి ఆవల, పౌలు ఎక్కువ నిశ్చయపరుడై యుండెను. ఆ ప్రాంతంలో ఎపైనెటు “క్రీస్తుకు ప్రథమ ఫలమని” పౌలు చెప్పాడు (రోమా. 16:5). స్తెఫను కుటుంబ సభ్యులు, వారు మొదటి నుండి కూడ దేవుని మరియు ఆయన సంఘము యొక్క దాసులై యున్నారని తమ్మును తాము కనుపరచుకొన్నారు. పట్టణంలోని క్రైస్తవులందరు వారినుండి ఎంతో నేర్చుకొన్నారు. ఇతర విషయాలతో పాటు, సంఘంలో సమైక్యత నెలకొల్పబడుటకు సుస్థిరమైన, దైవ భక్తిగల నాయకత్వం ఆవశ్యకమని పౌలు భావించాడు.

సంఘం అపొస్తలిక సిద్ధాంతం యెడల విశ్వసనీయమైనదై యుండాలంటే, క్రమశిక్షణ

అనివార్యం. మొదటి శతాబ్దంనాటి సంఘాలకు, నేటి ఆధునిక శకంలో వలెనే, క్రమశిక్షణ కలిగి యుండునట్లు, బలమైనదిగాను మరియు విశ్వాసపాత్రమైనదిగాను ఉండునట్లు, నాయకత్వం అవసరమయ్యింది (16:13). కొరింథులో, సంఘమునకు అవసరమై యుండిన దిశ మరియు మార్గదర్శకత్వం నిమిత్తమై సంఘానికి స్తెఫను అందుబాటులో ఉండెను. అతడు క్రీస్తునందలి విశ్వాసములో వేరుపాదుకొనినవాడై, క్రీస్తు కొరకైన ప్రేమలో దృఢసంకల్పంగలవాడై యుండెను. ప్రభుత్వమంతా కలిసికట్టుగా పనిచేస్తున్నదని నిశ్చయపర్చుకోడానికి, ప్రజలు ప్రభుత్వం పట్ల విధేయులై యుండునట్లు వారిని సైనికులు మరియు రక్షకభటులు ఆ యా ఆయుధాలతో వారిని బలవంతం చేయవచ్చు. "ధనబలము" గా డబ్బును ఉపయోగించుకొంటూ ఒక (పురపాలక) సంస్థ, సంబంధిత పనివారు వారు చెప్పినట్లే చేయడానికి బలవంతం చేయవచ్చు. సంఘాల్లో, విధేయత మరియు లోబడుట ఎక్కువ సూక్ష్మమైన విషయాలై యున్నవి. నాయకత్వమనేది, మంచితనంలో పుట్టిన మర్యాదకు పిలుపునిచ్చు గుణశీలము మరియు నడవడి ద్వారా ప్రయోగింపబడుతుంది.

**వచనము 16.** సంఘం, దాని నాయకత్వం నిమిత్తమై ఎటువంటి వారి కొరకు వెదకాలో, తిమోతికి వ్రాయబడిన రెండు పత్రికలు మరియు తీతుకు వ్రాయబడిన పత్రిక, సుస్పష్టమైన దిశను సమకూర్చుచున్నవి (1 తిమోతి 3; తీతు 1 చూడుము). అపొస్తలుల కార్యముల పుస్తకం ప్రకారం, పౌలు మరియు బర్నబా, సంఘాలు స్థాపింపబడిన మీదట, సంఘ నాయకులను నియమించారు (అపొ. 14:23). థెస్సలొనీకయులు, "ప్రభువునందు మీకు పైవారై యుండి మీకు బుద్ధి చెప్పువారిని" మన్నన చేయాలని అపొస్తలుడు వారిని విన్నవించుకొన్నాడు (1 థెస్స. 5:12, 13). ఫిలిప్పీయులకు వ్రాయబడిన పత్రిక, "సకల పరిశుద్ధులకును అధ్యక్షులకును పరిచారకులకును" సంబోధింపబడింది (ఫిలిప్పీ. 1:1). అదివరకే తెలిసిన దాని ఆధారంగా అంచనావేసి, సాధికార నాయకత్వ పాత్రలు వహించడానికి పౌలు ప్రజలను క్రమము తప్పక నియమించాడని నిశ్చయించుకొనడం ఎక్కువేమీ కాదు. **అట్టివారికిని, పనిలో సహాయముచేయుచు ప్రయాసపడుచు ఉండు వారికందరికిని మీరు విధేయులై యుండవలెనని** స్తెఫనుకియ్యబడిన మందలింపును, సంఘాలన్నిటిలోను మార్గదర్శకము మరియు నాయకత్వము కొరకైన అపొస్తలిక ఆందోళన దృష్ట్యా అర్థం చేసుకోవాలి.

**వచనములు 17, 18. స్తెఫను, ఫొర్మూనాతు** మరియు **అకాయికు**, ఈ ముగ్గురు కొరింథు సంఘం చేత 7:1లో ప్రస్తావింపబడిన ఉత్తరముతోపాటు ప్రతినిధులుగా పంపబడి యుందురు. వీరి గూర్చి కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రికలో సూచింపబడిన దాని ద్వారా తెలియుచున్న దానిని మించిన ఇతర వివరాలు తెలియవు. "స్తెఫను ఇంటివారు" అని పౌలు రెండు పర్యాయాలు ప్రస్తావించాడు (16:15 చూడుము). ఈ కుటుంబ సభ్యులకు పౌలే బాప్తిస్మమిచ్చాడు (1:16). పౌలు అకయలో చేసిన పరిచర్యకు వారు ప్రథమ ఫలములై యుండి, ప్రభువును సేవించుటకు తమ్మును తాము అంకితము చేసుకొన్నారు (16:15). స్పష్టంగా, "స్తెఫను" యొక్క హోదా మరియు సంఘంలో అతని నాయకత్వం, ఫొర్మూనాతు మరియు అకాయికు కంటె వెవ్వేరు

క్రమములో ఉండెను. స్తెఫను చెప్పుకోదగినంత సిరిమంతుడై యుండవచ్చు. మరొక ప్రక్క, ఫొర్మానాతు మరియు అకాయికు బానిసలకు పెట్టబడుచుండిన సామాన్య పేర్లై యుండినవి. "ఫొర్మానాతు" అనగా, "అదృష్టవంతుడు" అనియు, "అకాయికు" అనగా, "అకయ నుండి వచ్చినవాడు" అనియు అర్థం.

పౌలు కొరింథీయుల గూర్చి ఆందోళన చెందుచుండెను. ఈ వార్తాహరులు, **మీరు లేని కొరతను వీరు నాకు తీర్చారని** అని పౌలు సెలవిచ్చాడు. ఈ మాటల అర్థం ఏదైనా, ఆర్థిక అవసరములను తీర్చారని అవి సూచింపనేరవు. సువార్తను ప్రకటించువారు సువార్త వలన లభించు ఆర్థిక ఆదాయంతో జీవించాలను హక్కును పౌలు బలముగా సమర్థించాడు (9:14). కాని కొరింథు సంఘం నుండి ఆర్థిక సహాయాన్ని అంగీకరించడానికి తానే నిరాకరించాడు (9:15). ఐహిక సమకూర్పుల విషయంలో అపొస్తలుడు కొరింథు సంఘంతో ఎవ్విధంగాను ముడిపడి యుండలేదు. కాని అతని మనస్సంతా కొరింథీ సంఘం మీదనే ఉండింది. కొరింథులో చోటుచేసుకొనుచుండిన అభివృద్ధి గూర్చి మరియు తన సోదర సోదరీమణుల శరీర సంబంధమైన మరియు ఆత్మసంబంధమైన సంక్షేమము గూర్చి తెలుసుకోవాలని పౌలు ఎంతగానో వాంఛించాడు. పౌలుకు ఉత్తరం అందజేసిన వారే, కొన్ని మంచి వార్తలు, కొన్ని చెడ్డ వార్తలు "అందజేశారు."

పౌలు కొరింథీ సంఘానికి పంపబడుచుండిన ముగ్గురిని ప్రశంసించాడు. ఎందుకనగా, వారితోనే పౌలు తన ప్రత్యుత్తరమును వెనుకకు పంపుచుండెను. మరియు వారు తమ సొంత జ్ఞానం కొలది, కొరింథీ సంఘానికి అవసరమై యుండిన బలమునకును ఎదుగుదలకును మూలాధారమై ఉండవలసి యుండింది. ఈ ముగ్గురు పౌలునకు **సుఖము** కలుగజేశారు, గనుక వారు కొరింథీయులకు సహితం సుఖము కలుగజేయగలరు. సంఘ నాయకత్వం విషయంలో పౌలు పూర్తిగా "పరిశుద్ధాత్మ నడిపింపు ప్రకారమైనదై" యుండినదని భావించడం పొరపాటవుతుంది. ఇచ్చట ప్రయోగింపబడుతున్న భాష 1 థెస్స. 5:12, 13లో గమనింప బడుతున్న అదే వరుసక్రమంలో ఉన్నది. సంఘం ఆరోగ్యకరమైన వివేకంతో నాయకులను, అనగా స్థిరత్వము, నైతికత, మరియు సిద్ధాంత సంబంధమైన దృఢత గూర్చి మంచి పేరు పొందిన వారిని అంగీకరించాల్సి వుండింది.

1 కొరింథీ. 12:28లో పౌలు పేర్కొనిన వరములలో "ప్రభుత్వములు చేయువారు" κυβερνήσεις (*kubernēseis*) మరియు "ఉపకారములు చేయువారు" ἀντιλήμψεις (*antilēmpseis*) ఉండిరి. ఈ పదములు పైవిచారణచేయువారిని లేక సంఘ పెద్దలను మరియు డీకనులను వర్ణించుచుండినవై యుండవచ్చు. ఒక గుంపుగా లేక జట్టుగా నుండువారందరు కలిసి నిర్దిష్టమైన ఒక ఉద్దేశము నెరవేర్చు నిమిత్తము పనులు చేయవలసి యున్నప్పుడు, వారిలో చాలినంత ఐక్యత, నాయకత్వం ఉండాల్సి వుంటుంది. సంఘమును నడిపించుటలో గల బాధ్యతలు చేపట్టువారికి గౌరవము మరియు మర్యాద ఎల్లప్పుడు సక్రమమైనవై యున్నవి.

## “సంఘములు” మరియు “సహోదరులు” తెలుపుతున్న భివందనములు

## (16:19, 20)

**[19]ఆసియలోని సంఘముల వారు మీకు వందనములు చెప్పుచున్నారు. అకుల ప్రిస్కిల్ల అనువారును, వారి యింటనున్న సంఘమును, ప్రభువునందు మీకు అనేక వందనములు చెప్పుచున్నారు. [20]సహోదరులందరు మీకు వందనములు చెప్పుచున్నారు. పవిత్రమైన ముద్దుపెట్టుకొని, మీరు ఒకరికి ఒకరు వందనములు చేసికొనుడి.**

**వచనము 19.** పౌలు ఈ పత్రికను వ్రాయుచుండినప్పుడు ఆసియలో ఎన్ని సంఘాలుండినవో అని ఒకరు అబ్బురపడవచ్చు. “ఆసియా” అని చెప్పుకొనబడుతున్నది నేటి టర్కీ దేశానికి పశ్చిమాన ఉన్న భాగానికి ఆ పేరున్న రోమా రాష్ట్రమై యున్నది. క్రొత్త నిబంధనలో, “ఆసియ” అని కనబడినపుడెల్లా, అది రోమా రాష్ట్రమును గూర్చిన ప్రస్తావనయై యుంటున్నది, ఆసియా ఖండమును లేదా ఆసియా మైనరును గూర్చినది కాదు. “ఆసియ,” గ్రీసు మరియు టర్కీ దేశములకు మధ్య ఉండిన మధ్యధరా సముద్రమునకు తూర్పునమొట్టమొదటి రోమా పరిపాలనా కేంద్రమై యుండింది. పెర్గమమును పరిపాలించుచుండిన రాజు మరణానంతరము, తన పరిపాలన క్రింద ఉండిన ప్రదేశమంతా రోమా ప్రజలకు మరియు రోమా పాలక సభకు చెందుతుందనే ఆతని వీలునామా ప్రకారం ఈ ప్రదేశం క్రీ.పూ. 133లో రోమనుల అధీనమయ్యింది. ఆసియా చరిత్ర అల్లకల్లోలములతో కూడినదై యుండింది. కాని అది రోమనుల చేత విలీనీకరణము చేసుకొనబడిన రెండు వందల సంవత్సరముల తరువాత, రోమా ప్రభుత్వానికి ఏ ఇతర రాష్ట్రం నుండైనాగాని లభించనంతటి ఐశ్వర్యమును మరియు వనరులను ఆసియ సమకూర్చుచునే యుండింది. ఎఫెస్సు, పెర్గమము, మరియు స్ముర్ణ మున్నగునవన్నియు ప్రధాన పట్టణములై యుండినవి. కాని రోమా అధిపతి తన సంవత్సరంపాటు పరిపాలనాధికార కాలమును ఈ రాష్ట్రంలో మొదలుపెట్టినప్పుడు, చట్టం ఆధారంగా అతడు ఎఫెస్సులో ఓడ దిగాడు.

**అకుల** మరియు **ప్రిస్కిల్ల**, మొట్టమొదట అపొ. 18వ అధ్యాయంలో పేర్కొనబడినవారు, వారి లౌకిక ఉద్యోగాల్లోనైతేనేమి మరియు సంఘ పనుల్లోనైతేనేమి పౌలునకు జతపనివారై యుండిరి. అకుల, పొంతు వాసియై యుండెనని తెలుస్తున్నది (అపొ. 18:2). అతడు తన భార్యతోసహా వ్యాపార రీత్యా, రోమా పట్టణమునకు వలస వచ్చియుండురు. చక్రవర్తియైన క్లౌదియ రోమా పట్టణములోని యూదులనందరిని వెళ్లగొట్టిన సందర్భంలో వారు అక్కడ నుండి దేశబహిష్కృతులు గావింపబడ్డారు.[4] ఈ దంపతులు పౌలుతో కూడ కొరింథు నుండి ఎఫెసునకు పయనమై వచ్చి (అపొ. 18:18), పౌలు ఈ పత్రిక వ్రాసేటంత కాలము అక్కడనే ఉండినట్లు కనబడుతున్నది. వారు ఎఫెసులో ఉన్నప్పుడు, అపొల్లోను కలుసుకొని, ప్రభువునందు అతనికి అవసరమై యుండిన ఆదేశములను అందజేశారు. అపొస్తలుల కార్యముల పుస్తకంలో వ్రాయబడిన

విషయాలు, తనను తాను పౌలు పత్రికలకు సర్దుబాటు చేసుకొనుచుండిన స్పష్టమైన ప్రయాసమేదియు లేకుండా పౌలు పత్రికలను పూరించుచున్నవి.

అటుతరువాత, అకుల మరియు ప్రిస్కిల్ల, రోమా పట్టణంలో ఇంకను వారి ఇంటిలో కూడుకొనుచుండిన సంఘంతో కూడ ఉండినట్లు మనము గమనిస్తున్నాము (రోమా. 16:3-5). వారు తమ్ముమను తాము అంకితము చేసుకొనిన క్రైస్తవులై యుండిరి. పౌలు ఎల్లప్పుడు ఎక్కువగా "ప్రిస్క" అనే ఆచారబద్ధమై యుండిన అక్షరగుణితమును ప్రయోగించగా, లూకా, "ప్రిస్కిల్ల" అనే పేరును ఇష్టపడ్డాడు (అపొ. 18:2, 18, 26). ఈ దంపతుల గూర్చి క్రొత్త నిబంధనలో పేర్కొనబడిన ఆరు పర్యాయములలో, నాలుగు పర్యాయములు ప్రిస్కిల్ల పేరు ముందుగా వచ్చుచున్నది. ఇట్టి వరుస క్రమము ప్రముఖమైనదై యుండవచ్చు, ఉండకపోవచ్చు. కాని ప్రిస్కిల్ల తనను తాను సమర్పించుకొనిన క్రైస్తవురాలు మరియు ప్రభువు పనుల్లో తన భర్తకు సంపూర్ణ సహకారమందించుచుండిన సహచారిణియై యుండెననేది స్పష్టంగా తెలుస్తున్నది.

**వచనము 20. సహోదరులందరు వందనములు చెప్పుచున్నారు** అనే మాటలు, "ఆసియలోని సంఘములవారు" అని ముందటి వచనంలో వ్రాయబడియున్న మాటలకు భిన్నమైనవని మనము అర్థం చేసుకొనకూడదు. పట్టణములలో సామాన్య సహోదరత్వపు అవగాహన ప్రబలంగా ప్రబలియున్నదని నిశ్చయపరచుకొనుటకు పౌలు ప్రయత్నించుచుండెను. కొన్ని సంస్కృతులలో నేడున్నట్టు, ఆనాటి పౌలు ప్రపంచంలో ముద్దుపెట్టుకొనుచు ఒకరికొకరు అభివందనములు తెలుపుకొనడం సామాన్య వాడుకయై యుండింది (రోమా. 16:16; 2 కొరింథీ. 13:12; 1 థెస్స. 5:26; 1 పేతురు 5:14 చూడుము). ఏదేమైనప్పటికిని, పౌలు జారీచేయుచున్న ఆజ్ఞ లేఖన విశదీకరణ సంబంధమైన ప్రశ్నలను లేవదీయుచున్నది. ఈ ఆజ్ఞ ఆనాటి సంస్కృతులకు సరిపడుచుండిన ఆదేశమై యుండినదంటూ, ఈనాటి సంఘం ఈ ఆజ్ఞను అక్షరాలా పాటించడం లేదు. కొందరి దృష్టిలో, గట్టిగా కరచాలనం చేయుట పవిత్రమైన ముద్దుపెట్టుకొనడంతో సమానమై యున్నదనే విషయం మా చెవినిబడింది. ఇలాంటి తర్కములతో సంఘం ఎంత వరకు ముందుకు కొనసాగగలదు? మనము బైబిలు లోని ఆజ్ఞల గూర్చి ఒక నిర్దిష్టమైన సంస్కృతికి ఇవ్వబడిన ఆదేశములతో తికమక పడనవసరం లేదు.[5]

## ప్రభావపూర్ణమైన మందలింపు (16:21, 22)

**[21]పౌలను నేను నా చేతితోనే వందన వచనము వ్రాయుచున్నాను. [22]ఎవడైనను ప్రభువును ప్రేమింపకుంటే వాడు శపింపబడును గాక; ప్రభువు వచ్చుచున్నాడు.**

**వచనము 21.** తన పత్రికను ఒకనికి చెప్పి వ్రాయించి, ఆ తరువాత దానిని ఒక శాస్త్రి చేత సవరింపులతో సరిచేయించి, ఆ తరువాత తాను తన సొంత **చేతితో** చేవ్రాలు చేయడమనేది పౌలు వాడుకయై యుండింది (గలతీ. 6:11; కొలస్స. 4:18; 2 థెస్స. 3:17; ఫిలే. 19వ వచనం చూడుము). ప్రాచీన ప్రపంచంలో కొన్ని పర్యాయాలు పత్రికలపై దొంగ సంతకములు చేయబడినవి. అవి పౌలు రచించినవి కాకపోయినప్పటికిని, అతడు

రచించిన పత్రికలుగా సంఘం పొందుకొన్నదనేది 2 థెస్స. 3:17 యొక్క సూచనయై యున్నది. అపొస్తలుడు, తన వ్యక్తిగతమైన చేవ్రాలును ఉపయోగిస్తూ, అతని పత్రికల యథార్థత పరీక్షింపబడగలుగునట్లు స్పష్టమైన ఒక సంకేతమును ప్రమాణీకరించాడు.

**వచనము 22.** పౌలు రచించిన పత్రిక ఈ విధంగా ఒక శాపనార్థముతో లేక గంభీరమైన ఒక శపథంతో ముగింపబడుట ఒక అసాధారణమైన విషయమై యున్నది (రోమా. 16:17 చూడుము). ఏదేమైనప్పటికిని, **ఎవడైనను ప్రభువును ప్రేమింపకుంటే వాడు శపింపబడునుగాక** అని పౌలు చెప్పాడు. 'ప్రభువును ప్రేమింపనివాడు,' విశ్వాసినని చెప్పుకొనుచుండినవాడై యుండవచ్చు, లేదా బహుశా ఈ పదజాలము విశ్వసింపని ప్రతివానిని సూచింపవచ్చు. ఈ రెండు సందర్భాల్లోను, పౌలు తన వ్యక్తిగత రాచభక్తిని సాధికారంతో కోరడంలేదనే విషయం గమనించదగ్గది. కొరింథీ విశ్వాసులు ప్రభువును ప్రేమించాలన్నదే పౌలు ఆందోళనయై యుండింది. పౌలు "నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని అర్థమిచ్చు ఫీలియో (φιλέω, *phileō*) అనే పదానికి బదులుగా, అదే అర్థమిచ్చు అగాపావ్ (ἀγαπάω, *agapaō*) అనే పదాన్ని ప్రయోగించాల్సి వుండిందని ఒకరు ఆశించి యుండవచ్చు, కాని ఈ రెండు క్రియా పదముల మధ్య నున్న వ్యత్యాసం అతిశయోక్తిగా ఉద్ఘాటింపబడినట్లు కనబడుతున్నది.

చిట్టచివరి మాట, **ప్రభువు వచ్చుచున్నాడు** (אָתָ֑א מָרַ֖נָ, *marana' tha'*), "నా ప్రభువా, రమ్ము" అనే పదజాలమును సూచించు అరమెయిక్ పదజాలమై యున్నది. గ్రీకు/రోమీయ సందర్భంలో అరమెయిక్ పదం వాడబడుట వింతగా ఉన్నది. ఈ వ్యక్తీకరణము, వారి విశ్వాసమును గూర్చిన పాలస్తీనా మూలములకు ఒక సాక్ష్యముగా ఆదిమ క్రైస్తవుల చేత కొనసాగింపబడిన "ఆమేన్" అని పలుకబడే పదము వంటిదై యున్నట్టు కనబడుతున్నది.[6] ప్రకటన 22:20లో ఈ పదజాలము గ్రీకు భాషలో కనబడుతున్నది, "ప్రభువైన యేసూ, రమ్ము" ἔρχου κύριε Ἰησοῦ (*erchou kurie Iēsou*). అవి గ్రీకు భాషలో ఉన్నా లేక హెబ్రీ భాషలో ఉన్నా, ఈ మాటలు ఒక గంభీరమైన నిరీక్షణను మాత్రమేగాక, సంపూర్ణంగా నిశ్చితమైయున్న ఎదురుచూపును ప్రకటిస్తున్నాయి. విశ్వాసులు తమ్మును తాము వారి సొంత జనాంగానికి సామాన్యవే కాని ఇతరులకు వింతైనవై యుండిన మాటల్లో వ్యక్తము చేసుకొనుచుండగా, వారు కలిసికట్టుగా ఉండునట్లు ఈ పదజాలము వారిని కట్టివేసింది.

## పౌలు ప్రేమను గూర్చిన హామీ (16:23, 24)

**23ప్రభువైన యేసు క్రీస్తు కృప మీకు తోడై యుండును గాక. 24క్రీస్తు యేసునందలి నా ప్రేమ మీ యందరితో ఉండును గాక. ఆమేన్.**

**వచనము 23.** కొరింథీ క్రైస్తవుల విషయంలో, ప్రభువును ప్రేమింపనివారి వలె గాక, దేవుడు తన అనుగ్రహమును మరియు ఆశీర్వాదాలను వారిపై కుమ్మరించాలని పౌలు ఆకాంక్షించాడు. **కృప** అనే పదం, మతపరమైన దాని అంతర్భావాలలో, గ్రీకు భాషలో χάρις (*charis*) కంటే ఆంగ్లంలో, ఎక్కువ ప్రత్యేకితమైనదై యున్నది. గ్రీకు భాషలోని

పదం, అనుగ్రహము లేదా ఆశీర్వాదమునకు ఒక జాతివాచక పదమైయుండింది. దేవుడు యేసు క్రీస్తునందనుగ్రహించిన ఉచిత వరమును సూచించడానికి పౌలు చేత దాని అర్థం అనుకూలించుకొనబడింది మరియు సవరించుకొనబడింది.

**వచనము 24.** కొరింథీయులు ప్రభువు యొక్క ఆశీర్వాదములు మరియు అనుగ్రహము గూర్చి మాత్రమే తెలుసుకొనవలెనని పౌలు ఆశించలేదు. కాని వారి యెడల తన వ్యక్తిగత అనురాగం, క్రీస్తు యేసునందు ప్రేమ కూడ ఉంటున్నదని వారికి హామీ ఇచ్చాడు. క్రీస్తు ప్రేమ ఆయన ప్రజల ద్వారా, ఒకరినొకరు ప్రేమించుకొనుచు, ఒకరికొరు మద్దత్తును అందజేయువారి చేత వ్యక్తము చేయబడుతున్నది.

# అన్వయము

## విశ్వాసమందు నిలుకడగా ఉండుడి (16:13)

16:13లో, కొరింథీయుల పట్ల పౌలు ప్రతిపాదించిన నాలుగు మందలింపులు ఒకే సమష్టి సారముగలపై యున్నవి. వారు అపొస్తలిక సిద్ధాంతమునే అంటిపెట్టుకొని యుంటూ దైవభక్తిగల, నీతితో కూడిన జీవితం జీవించుటలో జాగరూత, సుస్థిరత, బలము, మరియు పట్టుదలగలవారై యుండవలెనని అపొస్తలుడు విన్నవించు కొన్నాడు.

*"మెలకువగా ఉండుడి."* క్రీస్తు శరీరమును బలముగా బలపర్చుటలో పట్టుదలగల క్రైస్తవులు, తమ్మును తాము మరియు వారి పరిసర ప్రదేశములను లేక పరిస్థితులను మెలకువతో కనిపెట్టుచుండు కన్నులుగలవారై యున్నారు. తన పాఠకులు "మెలకువగా ఉండవలెనని" పౌలు వారిని సవాలు చేశాడు. అతడు క్రీస్తునందు స్థిరముగా వేరుపారినవాడై యున్నాడని - గనుక అతడు ఒప్పుకొనాల్సిన, ప్రార్థించాల్సిన, అధ్యయనము చేయాల్సిన, లేదా ఆరాధించాల్సిన అవసరం లేదని - క్రైస్తవుడు అనుకొన్నప్పుడే, అతడు తీవ్రమైన అపాయమును ఎదుర్కొంటాడు. ఇంతకు మునుపు ఇదే ఉత్తరంలో, పౌలు, "తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెనని" సెలవిచ్చాడు (10:12). "కావున మనము వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొని పోకుండునట్లు, వాటి యందు మరి విశేష జాగ్రత్త కలిగియుండవలెనని" హెబ్రీ పత్రిక రచయిత రచించాడు (హెబ్రీ. 2:1). ఆత్మసంబంధమైన భద్రతను మరియు నిరీక్షణను శరీరేచ్ఛలతో మార్పిడి చేసుకొనడం, ఆది. 25:34 ప్రకారం, ఏశావు తన జ్యేష్ఠత్వమును గిన్నెడు చిక్కుడు గింజల పానకము కోసం మార్పిడి చేసుకొనిన దాని కంటె యింకా ఎక్కువ ఘోరమైన బేరమై యున్నది.

*"విశ్వాసమందు నిలుకడగా ఉండుడి."* ఇది ప్రాముఖ్యమై యున్నట్టుగా, క్రీస్తునందలి బాప్తిస్మము (రోమా. 6:4) పరలోక రాజ్యము లోనికి ప్రవేశమును గూర్చిన హామీ, ఒకటే కాదు. "విశ్వాసమందు నిలుకడగా ఉండుడి" అని అపొస్తలుడు మందలిస్తున్నాడు. బాప్తిస్మము విశ్వాస సహితమైన విధేయతలో పాలుపుచ్చుకొంటుంది. కాని ఒకడు క్రైస్తవుడైన తరువాత, విశ్వాసము ప్రతిస్పందిస్తూనే

ఉండవలెను, ఆగిపోకూడదు. అనేకులు వారి విశ్వాసము విషయంలో బ్రద్దలైన ఓడ వలె విచ్ఛిన్నమై హుమెనై మరియు అలెక్సంద్రును అనుసరించినవారయ్యారు (1 తిమోతి. 1:19, 20). క్రైస్తవులకు నిత్యమైన అప్రమత్తత అవసరమై యున్నదని పౌలు హెచ్చరిక గుర్తుచేయుచున్నది. విశ్వాసులు విశ్వసనీయమైన, దైవభక్తిగల జీవితములు జీవించాల్సిన బాధ్యతను దేవుని కృప వారి నుండి తొలగించదు.

*"పౌరుషముగలవారై యుండుడి."* "పురుషుల వలె పనులు చేయండి" అనే ఈ విన్నపమును పౌలు స్త్రీపురుషులకు చేయుచున్నాడు. దాదాపుగా సకల సంస్కృతులలోను, పురుషులే యుద్ధశూరులై యుంటున్నారు. ప్రాచీన ప్రపంచంలో, ఒకని భౌతిక పరిమాణమునకు మరియు బలమునకు, వాడు తన బ్రతుకుబాటలో సజీవంగా సాగుటకును, యుద్ధములలో విజయము సాధించుటకును అవినాభావ సంబంధముండింది. మొదటి సమూయేలు పుస్తకమును రచించిన రచయిత, "అతడు జనసమూహములో నిలిచినప్పుడు భుజములు మొదలుకొని పైకి ఇతరుల కంటె ఎత్తుగలవాడుగా కనబడెను," మరియు "జనులందరిలో అతనివంటివాడొకడును లేడని" సౌలు గూర్చి రచించిప్పుడు, రచయితకు సౌలు యొక్క అందచందాలు మరియు అతని ఎత్తు ఆసక్తికరమైన అంశాలై యుండలేదు (1 సమూ. 10:23, 24). సౌలు ఇతర పురుషుల చేత ఇష్టపడుచుండ బడిన వాడును,పొగడబడుచుండినవాడునై యుండెను. అతడు సాహసం మరియు బలము కలిగియుండెను. నేటి రోజుల్లో, ప్రత్యేకించి పురోగతిచెందిన సాంకేతిక శాస్త్ర జ్ఞానం ప్రయోగింపబడుతున్న కాలంలో, స్త్రీలు సహితం సైనికులయ్యారు. క్రైస్తవులందరు "సాహసవంతులై యుండాలని" పౌలు విన్నవించుకొన్నాడు. క్రీస్తు అనుచరులముగా, మనము దాని తలెత్తుచుండు ప్రతి విధమైన సిద్ధాంతమును అంగీకరించకూడదు. అపొస్తలుల చేత బోధింపబడిన బోధను మనము గట్టిగా చేపట్టుకొని యుండవలెను.

*"బలవంతులై యుండుడి."* "బలవంతులై యుండుడి" అనే సంక్షిప్తమైన మాటల్లో పౌలు తన క్రైస్తవ స్నేహితల కిచ్చుచుండిన తన మందలింపులను క్రోడీకరించాడు. సహజంగానే, భౌతిక బలము, తన పాఠకులు శ్రద్ధతో అలవర్చుకొందురని పౌలు ఆశించిన లక్షణాలకు ఒక ఉపమాలంకారమై యున్నది. శోధనలు ఎదురగుచుండిన దృష్ట్యా, ప్రతి క్రైస్తవుడు, "బలవంతుడై యుండవలెను." మన విశ్వాసముతో రాజీ కుదుర్చుకొనబడునట్లు ఆకర్షణీయమైన సిద్ధాంతములు మన ముందుంచబడినప్పుడు, మనము "బలవంతులమై యుండవలెను." పాపేచ్ఛలు మన భౌతిక శరీరములను రెచ్చగొట్టినప్పుడు, ప్రాముఖ్యత కోసం పట్టుదలతో పోరాడాలని జీవపు డంబము మనలను మరులు గొలిపినప్పుడు, మనము అట్టి శోధన నుండి తప్పించుకొని, "బలవంతులమై యుండవలెను."

## ఇతర క్రైస్తవులతో సన్నిహితమైన సంబంధం కలిగియుండుట (16:5-24)

పౌలు తాను కొరింథీయులకు వ్రాయుచుండిన మొదటి పత్రిక యొక్క ముగింపునకు వచ్చినప్పుడు, అతడు సహాయం కొరకు విన్నవించుకొన్నాడు. అతడు

పుట్టిన నాటనుండే దేవుడతనని అపొస్తలిక అధికార పదవికి ఏర్పరచుకొన్నప్పటికిని (గలతీ. 1:15), తన కార్యభారమంతటిని తానొక్కడే పూర్తిచేయడానికి పౌలు ప్రయత్నించలేదు. సువార్త బోధకులు మరియు మిషనరీలు - వారు ఎంత గొప్ప తలాంతులుగలవారైనా లేక బుద్ధికుశలతగలవారైనా, వారు లేఖనాల్లో ఎంత గొప్ప పాండిత్యం సంపాదించినా, వారు ఎంత గొప్పగా తమ్మును తాము అంకితం చేసుకొన్నా - వారు క్రీస్తును విశ్వాసపాత్రముగా సేవించాలంటే వారికి ఇతరుల మద్దత్తు అవసరమవుతుంది. వ్యక్తిగత అమితోత్సాహం చేత మాత్రమే మార్గనిర్దేశనము పొందుచూ, అనేకులు ఒక సువార్త ప్రచారోద్యమ మును ప్రారంభిస్తున్నారు. కాని అట్టి ఉద్యమం ఆదిలోనే అంతమవుతున్నది లేదా వినాశకరమైన ఆశాభంగమును కలుగుతున్నది. 1 కొరింథీ. 16:5-9లో, ప్రభువతనికి అప్పగించిన పనులను చేస్తూ, కొరింథీ క్రైస్తవుల సహాయం మరియు భాగస్వామ్యం కొరకు వారిని పౌలు విన్నవించుకొన్నాడు.

క్రీస్తు, సంఘానికి అప్పగించిన దైవప్రేరిత కార్యోన్ముఖత చేత పౌలు బలవంతం చేయబడ్డాడు (మత్తయి 28:18-20). అంతకు మునుపు, “నేను సువార్తను ప్రకటించుచున్నను నాకు అతిశయ కారణము లేదు. సువార్తను ప్రకటింపవలసిన భారము నా మీద మోపబడి యున్నది; అయ్యో, సువార్తను ప్రకటింపక పోయిన యెడల నాకు శ్రమ” అని పౌలు కొరింథీయులకు తెలియజెప్పాడు (1 కొరింథీ. 9:16). అట్లయినప్పటికిని, ఎటువంటి క్షమార్పణయైనను లేకుండా, అతడు మాసిదోనియలోని విశ్వాసుల మద్దత్తుపై ఆధారపడ్డాడు (అపొ. 18:5; 2 కొరింథీ. 11:9; పిలిప్పీ. 4:15). “వేతనము” అని పిలువబడే ఏ మొత్తమునైనను కొరింథీయుల నుండి స్వీకరించడానికి పౌలు అంగీకరించలేదు (1 కొరింథీ. 9:12; 2 కొరింథీ. 12:16). కాని, క్రీస్తు కార్యము కొనసాగింపబడుటకు అవసరమై యుండిన సహాయం కొరకు మాత్రం విన్నవించుకొన్నాడు (1 కొరింథీ. 16:6; 2 కొరింథీ. 1:16). అనేక పర్యాయాలు చెప్పబడినట్టుగా, క్రీస్తు సువర్తమానము ప్రపంచమందంతటను ప్రకటింపబడవలసి యున్నట్ల యితే, కొందరు వెళ్లాలి, కొందరు వారిని పంపాలి. పౌలు మహోన్నతంగా ప్రేరేపింపబడ్డాడు. సరిగ్గా అతడు సేవించుచుండిన విధంగానే ప్రతి క్రైస్తవుడు ప్రభువును సేవించడనే విషయాన్ని అతడు అర్థం చేసుకొన్నాడు. అందరు వారి ఇళ్లను విడిచిపెట్టగలరని, లేక విడిచిపెట్టి పౌలు నడిచివెళ్లినట్టుగా నడిచి వెళ్లాల్సిందేనని లేదు.

పౌలు కొరింథీయులకు వ్రాయుచుండిన తన మొదటి పత్రిక ముగింపు మాటల్లో, అతనికిని మరియు కొరింథులోని సంఘమున కును మధ్య నెలకొని యుండిన సంబంధం గూర్చి ఎన్నో గొప్ప విషయాలను బయలుపరచిన కొన్ని ప్రకటనలు చేశాడు. వారితో యింకా ఎక్కువ సమయం గడుపాలని అపొస్తలుడు ఎంతో ఆశించాడు. ఈ క్రైస్తవులు అతని స్నేహితులై యుండిరి, గనుక అతడు కొందరిని వారి పేరు పెట్టి వారికి తన అభివందనములు తెలియజెప్పుతున్నాడు (16:19, 20). ఈ సహోదరులతో అతడు ప్రేమ మరియు సహవాసానుబంధమును పంచుకొన్నాడు. ఈ అనుబంధం అతడు అనుకొన్న దానిని అధిగమించింది. గనుక వారతని ప్రయాణాన్ని వేగవంతం చేశారు.

ఒకరితో స్నేహపూర్వక సంబంధాలను పెంచుకోడానికి ప్రపంచంలో క్రైస్తవులు ఉత్తములై యున్నారు. ఈ క్రింది వ్యక్తిగతమైన కథ ఈ సత్యాన్ని సోదాహరణంగా వర్ణిస్తుంది. ఇటువంటి కథనములు యింకెన్నో వుంటాయి. 1985 వేసవి కాలంలో, మా కుమారుడు, గుండెను బయటికి తీసి, రక్త ప్రసరణను యంత్రము ద్వారా కొనసాగిస్తూ చేయబడు శస్త్రవైద్య చికిత్స (open heart surgery). నిమిత్తమై మేరీల్యాండ్లోని వైద్యశాలలో చేర్పింపబడ్డాడు. మేమచ్చటికి చేరుకొన్న మొదటి ఆదివారంనాడు, స్థానిక క్రైస్తవులు వారి ఇళ్ల తలుపులను మరియు హృదయ ద్వారములను తెరచి మాకు ఆతిథ్యమిచ్చారు. మాలాంటి వారి కొరకు సకల వసతులు చక్కగా ఏర్పాటుచేయబడిన ఒక ఇల్లు కూడ అందుబాటులో ఉన్నదని వెంటనే చెప్పారు. దాదాపుగా నెల రోజులకు మించి మేమక్కడ బసచేశాము. వైద్యశస్త్ర చికిత్స జయప్రదంగా జరిగింది. ఆ తరువాత మేము మా స్వస్థలానికి చేరుకొన్నాము. క్రైస్తవులు ఇలాంటి ఉదార స్వభావులై యుంటారు. వారు సోదర సోదరీమణులకు సహాయం చేస్తారు. ఔను, అంతకంటె ఎక్కువే చేస్తారు. ప్రేమ కొరవడిన వారికి ప్రేమతో పరిచారము చేస్తారు. కాబట్టి క్రీస్తు స్ఫూర్తిని పంచుకొనువారి నుండి సహాయం కొరకు అడిగిన వారిలో నిశ్చయంగా పౌలు చివరి వ్యక్తి కాదు.

## ప్రబోధకుడైన పౌలు

కవీశ్వరుడైన William Cowper పౌలును ఈ క్రింది విధంగా చిత్రీకరిస్తున్నాడు:

పౌలు వంటి ప్రబోధకుణ్ణి నేను వర్ణించగలనా,
ఈ పుడమిపై అతడుండినట్లయితే విని,
ఆమోదించి, సొంతంచేసుకొను విధంగా-
పౌలే నాకు దర్శకత్వమునివ్వాలి. తీస్తాను నేను
నిపుణతతో కూడిన అతని చేతల జాడను,
దానిని అతని రూపకల్పనలోనుండి రాబట్టుకొంటాను.
అతడు నిరాడంబరుడు, తీవ్రమైనవాడు, చిత్తశుద్ధిగలవాడు,
సిద్ధాంతపరంగా సత్యసంధుడు, భాషాపరంగా స్పష్టమైనవాడు,
మర్యాదలో సామాన్యమైనవాడు;
సభ్యతగలవాడు, గంభీరమైన వాడు,
సదాచారుడు, భావసూచనలో సహజమైనవాడు;
మనస్సులో ముద్రవేయ బడినవాడు, భయభీతిని గొలుపు
అతని బాధ్యత గూర్చి తనకు తానే చైతన్యవంతుడు,
ముఖ్యంగా అతడు కాపరితనము గూర్చిన ఆరాటంతో,
దోషులకు కృపావాత్సల్యంతో కూడిన వార్తాహరుడవుతాడు.[7]

సూచనలు

[1]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3rd ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 597. [2]NASB యొక్క కొన్ని ముద్రణలలో ఒక గమనిక చెప్పింది, "మూడు ప్రారంభ [ప్రతులలో] ఎఫెసులో అని లేదు." [3]తిమోతి ఐదు లేదా ఆరు శతాబ్దాల్లో సంఘములో తమ భక్తిపరులైన తల్లులచేత ప్రభావితమైన ప్రముఖ నాయకుల సుదీర్ఘ వరుసలో ఉన్నారు (2 తిమోతి 1:5). (W. H. C. Frend, *The Rise of Christianity* [Philadelphia: Fortress Press, 1984], 39, 288, 322, 561.) [4]Suetonius *Life of Claudius* 25.4. [5]అధ్యయనము కొరకు ఆచరణాత్మకమైన మార్గదర్శకములు Coy Roper, "How to Apply a Passage to Our Religious Practices (2)," in "Interpreting the Scriptures, 3," *Truth for Today* (March 2009): 35–39లో ఇవ్వబడినవి. [6]*Didache* 10.6. [7]William Cowper, "The Task, Book II, The Time-Piece," in *The Works of William Cowper: His Life, Letters, and Poems* (London: William Tegg and Co., 1851), 556.